నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 17-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 13 పేజీలు:6 వెల: రూ.1/-

వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్

వికారాబాద్ , ఆగష్టు 16: వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. కలెక్టరేట్‌లో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నేపల్లిలో సమీకృత కలెక్టరేట్‌కు 34 ఎకరాల భూమి కేటాయించగా రూ.60.70కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్వర్ రెడ్డి, కాలే యాదయ్య, పైలట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, పట్నం మహేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలి- సీఎం కేసీఆర్

వికారాబాద్ , ఆగష్టు 16: తెలంగాణ సమాజం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో నూతన కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? గ్యాస్, పెట్రోల్ ధరలు ఎంత ఉన్నాయో ఆలోచించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ఏ ఒక్క మంచి పనీ చేయలేదన్నారు. తెలంగాణలో జరుగుతన్న కార్యక్రమాలు ప్రతి ఊర్లో, ప్రతి ఇంట్లో జరుగుతున్నాయన్న విషయాలు మీ అందరికీ తెలుసన్నారు. గతంలో మన వ్యసాయం ఎట్ల ఉండేది.. పెన్షన్ ఎంత వచ్చేది..? బియ్యం ఎన్ని కిలోలు ఇచ్చేది ? కరెంట్ ఎన్ని గంటలు వస్తుండే .. ఇవన్నీ గమనించాలన్నారు. పలు సందర్భాల్లో అనేక రకాల చర్చలు జరుగుతాయన్నారు. వాస్తవాన్ని యావత్ ప్రజలు చర్చించాలన్నారు. దాని ప్రకారమే మన నిర్ణయాలు ఉండాలన్నారు. 58 ఏండ్ల చాలా బాధలు పడ్డది తెలంగాణ.. గతంలో ఉద్యమం సఫలం కాలేదని, ఫలితం రాలేదన్నారు. పిల్లలు చనిపోయారు కానీ ఉద్యమం గెలవలేదన్నారు. సమైక్యవాదులు గెలిచారన్నారు. తెలంగాణ వస్తే రంగారెడ్డి జిల్లా భూముల ధరలు పడిపోతాయని దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు భూముల ధరలు డిమాండ్ ఉన్నాయన్నారు. ఈరోజు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే.. వేరే రాష్ట్రాల్లో మూడు, నాలుగు ఎకరాలు కొంటున్నారన్నారు. తెలంగాణ ఇప్పుడిప్పుడే తేరుకుంటుందన్నారు. సందర్భం, ఎలక్షన్లు వచ్చిప్పుడు రకరకాల వారు వస్తుంటారు.. వాస్తవం మనం ఆలోచించాలని కేసీఆర్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి- సీఎం కేసీఆర్

కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో నూతన కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికారాబాద్, తాండూర్, చేవెళ్లకు కృష్ణా నీళ్లు తెస్తామన్నారు. వికారాబాద్ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ, దేశ వ్యాప్తంగా అనంతగిరి కొండలకు ప్రత్యేక పేరుందన్నారు. ఇక్కడి టీవీ దవాఖానా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. రంగారెడ్డి జిల్లా కార్యాలయాలు వికారాబాద్‌లో పెట్టాలని కోరారు.

తెలంగాణ వస్తే భగవంతుని దయ వల్ల వికారాబాద్‌నే జిల్లా చేసుకుందామని చెప్పాను. చేశానన్నారు. అద్భుతమైన పరిపాలన భవనం నిర్మించుకున్నామన్నారు. ఇవాళ ఈ భవనాన్ని ప్రారంభించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. వికారాబాద్‌కు మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీ మంజూరైందన్నారు. మీ ఊరికి పోయిన తర్వాత మీ పెదద్దలతో చర్చ పెట్టాలన్నారు. తెలంగాణ రాకుంటే వికారాబాద్ జిల్లా అయ్యేదా మెడికల్ కాలేజీ వచ్చేదా ? డిగ్రీ కాలేజీ వచ్చేదా ? అనే విషయాలపై ఆలోచించాలన్నారు.

స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలలో కవితాగానం కట్టెకోలను సన్మానిస్తున్న లక్ష్మీ ప్రసన్న

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఘన సత్కారం లభించింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ కవి రచయిత విశ్లేషకులు సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్ ఈ కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. జాతీయ పతాకాన్ని కీర్తిస్తూ నరసయ్య రచించిన కవితను ఈ కవి సమ్మేళనంలో కవితా గానం చేశారు. అనంతరం కవులకు సత్కారం నిర్వహించారు. ఈ వజ్రోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పూనకొల్లు నీరజ, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఖమ్మం వృవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి కట్టెకోలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధా ల అధికారి గౌస్ పాషా, ఏపీఆర్వో వల్లోజి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నదిలోకి దూసుకెళ్లిన బస్సు.. ఆరుగురు ఐటీబీపీ సిబ్బంది మృతి

న్యూఢిల్లీ, ఆగష్టు 16: కశ్మీర్‌లోని పహల్గామ్‌లో బస్సు నదిలో పడింది. ఆ బస్సులో ఐటీబీపీ జవాన్లు ప్రయాణిస్తున్నారు. ఆ బస్సులో మొత్తం 39 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. దాంట్లో 37 మంది ఐటీబీపీ, ఇద్దరు కశ్మీర్ పోలీసులు ఉన్నారు. ఫ్రిస్లాన్ వద్ద బస్సు బ్రేక్‌లు ఫెయిలవ్వడంతో.. ఆ బస్సు నదిలోకి దూసుకువెళ్లింది. అమర్‌నాథ్ యాత్ర వద్ద విధులు నిర్వర్తిస్తున్న జవాన్లు ఆ బస్సులో ఉన్నారు. చందన్‌వారి నుంచి పెహల్గామ్‌కు భద్రతా దళాలు ప్రయాణిస్తున్నాయి.

ఈ ప్రమాదంలో ఆరుగురు సైనికులు మృతిచెందినట్లు తెలుస్తోంది. గాయపడ్డ పోలీసుల్ని శ్రీనగర్‌లో హాస్పిటల్‌కు తరలించారు. బస్సు ప్రమాదంలో 30 మంది సైనికులు గాయపడినట్లు అనంతనాగ్ డాక్టర్ సయ్యిద్ తారిక్ తెలిపారు.

చందన్‌వారి ప్రమాదంలో ఐటీబీపీ సైనికుల మృతి పట్ల ఆ రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడ్డ సైనికులు త్వరగా కోలుకోవాలని కోరారు. గాయపడ్డవారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు.

సామూహిక జాతీయ గీతాలాపన లో పాల్గొన్న - మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

వికారాబాద్ , ఆగష్టు 16:సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. పోలీస్ ఐజి కమలహాసన్ రెడ్డితోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్.. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి.. జిల్లా విద్యాధికారి రేణుకాదేవితో పాటు వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ చిగులపల్లి మధుర రమేష్.. జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ ..మాజీ టీ ఎస్ ఐ డబ్ల్యూ డి సి, మాజీ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ లంకా పుష్పలత రెడ్డి ..మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగులపల్లి రమేష్ టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వడ్ల నందు ..మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్ధ రాత్రి శిశువు కిడ్నాప్ కలకలం.. 4 గంటల్లోనే ఛేదించిన పోలీసులు

కరీంనగర్ , ఆగష్టు 16:స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుని సంతోషంతో గడుపుతున్న సమయం. దాదాపు రాత్రి 10 గంటలు దాటి ఉంటుందేమో . కరీంనగర్ -ఎ టౌన్ పరిధిలోని అశోక్ నగర్ లో 1½ సంవత్సరాల శిశువు కిడ్నాప్ అయ్యిందన్న సమాచారం కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన పోలీసులు పలు బృందాలుగా విడిపోయి 4 గంటల్లోనే కేసును ఛేదించి శిశువును సురక్షితంగా తల్లి ఒడికి చేర్చారు. ఇది ఒక సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపించేలా ఉంది. టెక్నాలజీ సహాయంతో ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకున్నారు పోలీసులు. కాగా, ఈ కేసులో కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ లో ప్రైవేటు డ్రైవరుగా పనిచేస్తున్న శనిగరపు సంతోష్, అతని దోస్తు కొలమద్ది రాములు కలిసి చిన్నారిని కిడ్నాప్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

అబిడ్స్ జీపీవో వద్ద జాతీయ గీతాలాపనలో పాల్గొన్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 16:రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.

సరిగ్గా ఉదయం 11:30 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా జనగణమణ గీతాన్ని ఆలపించారు. అబిడ్స్ జీపీవో సర్కిల్ వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కేశవరావు, అసదుద్దీన్ ఓవైసీ, మంత్రులు మహముద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని విజయవంతం చేశారు.

హైకోర్టులో కొత్త న్యాయమూర్తుల ప్రమాణం

హైదరాబాద్, ఆగష్టు 16: రాష్ట్ర హైకోర్టులో కొత్త జడ్జిలు ప్రమాణస్వీకారం చేశారు. హైకోర్టులో మొదటి కోర్టు హాల్లో మంగళవారం ఉదయం ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఏనుగుల వెంకట వేణుగోపాల్, భీమపాక నగేశ్, పుల్లా కార్తీక్, కాజా శరత్ న్యాయమూర్తులుగా, జగ్గన్నగారి శ్రీనివాసరావు, నామవరపు రాజేశ్వర్‌రావు అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణస్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు.

న్యాయవాదుల కోటాలో ఆరుగురు న్యాయమూర్తులు నియామకమైన విషయం తెలిసిందే. ఇప్పటిదాకా హైకోర్టులో 28 మంది జడ్జిలు ఉండగా.. కొత్త న్యాయమూర్తులతో మొత్తం సంఖ్య చేరింది. హైకోర్టు ఏర్పాటైనప్పుడు జడ్జిల సంఖ్య 24 ఉండగా.. ఆ సంఖ్యను 42కు పెంచుతూ ఇటీవల కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఆరుగురు ప్రమాణస్వీకారం చేయగా.. మరో ఎనిమిది జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

గణేష్ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 16:గణేష్ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ఎంసీహెచ్ఆర్డీలో మంత్రి తలసాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో హోంమంత్రి మహమూద్ అలీ, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాల కోసం వివిధ శాఖల సమన్వయంతో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని మంత్రి తలసాని తెలిపారు. విగ్రహాల ఊరేగింపు నిర్వహించే అన్ని రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రూ.లక్షలు, హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఒక లక్ష, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో ఒక లక్ష మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తారని మంత్రి వివరానలు వెల్లడించారు. విగ్రహాల నిమజ్జనం నిర్వహించే ప్రాంతాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడతామని ఆయన పేర్కొన్నారు.

మరణించిన కర్ణాటక రైతు కుటుంబానికి అండగా నిలిచిన కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 16:రైతుల పట్ల తన అభిమానాన్ని, ప్రేమని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరోసారి చాటుకున్నారు. మరణించిన రైతు కుటుంబానికి అండగా నిలిచారు. నేనున్నానంటూ సాయం అందించారు. వివిధ రాష్ట్రాల నుంచి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడానికి ఇటీవల వచ్చిన జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్ కుమార్.. ఈ పర్యటన అనంతరం హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందారు.

ఈ విషయం తెలుసుకున్న సీఎం కేసీఆర్.. విమల్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే ఆయన కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. జాతీయ రైతు సమాఖ్య కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు శాంత కుమార్ అధ్యక్షతన మైసూరులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ దా. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి సాయం అందేలా చూశారు.

ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలోని రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాయని చెప్పారు. తెలంగాణ పథకాల గురించి తెలుసుకున్న కర్ణాటక రైతాంగం.. తమ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

అనంతరం 10 లక్షల రూపాయలను విమల్ కుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. కార్యక్రమంలో దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహ నాయుడు, తెలంగాణ రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

500మందితో ర్యాలీ-పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్, ఆగష్టు 16:దిల్ సుఖ్ నగర్, కొత్తపేటలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సామూహిక లలితా పారాయణం మణిద్వీప వర్ణనా పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళ విభాగం ఆధ్వర్యంలో సామూహిక లలితా పారాయణం మణిద్వీప వర్ణనా పూజ నిర్వహించారు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా సామూహిక జాతీయ గీతాలపన చేసి, దాదాపు 500 మందితో వీధుల గుండా ర్యాలీలో పాల్గొన్నారు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ కార్యక్రమంలో పబ్బ చంద్రశేఖర్, బచ్చు శ్రీనివాస్, అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, జనరల్ సేకరెట్రీ మంజుల, సుజాత, లలిత, సరోజ, మంజుల, సత్యలక్ష్మి, మల్లిక, సరిత, తిలట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చైనా "చిన్ని చక్రవర్తులు" - స్థూలకాయ బొమ్మలు

నేడు చైనా ఒక విచిత్రమైన సంక్షోభ అంచున నిలబడిందని, దీని ప్రభావంతో భవిష్యత్తులో చైనా తీవ్రమైన సామాజిక ఆర్థిక సమస్యలను ఎదుర్కోనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'సిక్స్ పాకెట్ సిండ్రోమ్' లేదా 'చిన్న చక్రవర్తి (లిటిల్ ఎంపెరర్)' సమస్యగా గుర్తించబడిన సమస్యతో చైనాలో చిన్నారులు స్థూలకాయ సమస్యలను ఎదుర్కొంటున్నారని తేలింది. చైనా ప్రభుత్వం తీసుకున్న ఒక జంటకు ఒకే సంతానమనే (సింగిల్ చైల్డ్ పాలసీ) నిర్ణయంతో తమ ఏకైక సంతానాన్ని ప్రేమగా పెంచుతూ ఫిజ్జాలు, బర్గర్లు, ఐస్‌క్రీమ్‌లు, ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, కొవ్వుతో కూడిన ఆహారం, చక్కర నిండిన శీతల పానీయాలు, సాసులు లాంటి ఆహార పదార్థాలకు అలవాటు చేయడంతో పిల్లలు స్థూలకాయం పొందుతున్నట్లు గమనించారు. ఏకైక సంతానానికి సంపన్న కుటుంబాల తల్లితండ్రులు, ఇద్దరు తాతలు (తండ్రి నాన్న, తల్లి నాన్న), ఇద్దరు తాతమ్మలు (నాన్నమ్మ, అమ్మమ్మ) కలిసి ఆరుగురు పిల్లాడిని లాలిస్తూ గారాబం చేయడం, కోరిన ఆహారాన్ని ఇవ్వడంతో పిల్లల్లో అధిక బరువు సమస్యలు ఉత్పన్నం కావడాన్ని "సిక్స్ పాకెట్ సిండ్రోమ్"గా పేర్కొంటున్నారు.

ఈ సిక్స్ పాకెట్ సిండ్రోమ్ సమస్య పట్టణ పిల్లల్లో అధికంగా గమనించారు. తల్లితండ్రులు మంచి సంపాదన పరులు కావడంతో ఏకైక సంతాన ఆహారం పట్ల అధికంగా డబ్బులు వెచ్చించడానికి సహితం వెనకాడటం లేదని తేలింది. 1982లో 7 శాతం పట్టణ బాలలు అధిక బరువు కలిగి ఉండగా, 1992లో 15 శాతం, 2002లో 23 శాతం నగర పిల్లలు స్థూలకాయులుగా మారారని శాస్త్ర అధ్యయనంలో తేలింది. నేడు చైనాలో దాదాపు 12 కోట్లకు పైగా జనులు అధిక బరువు సమస్యలను అనుభవిస్తున్నారని, అందులో సగం మంది చిన్న స్థూల చక్రవర్తులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. చిన్నారుల్లో స్థూలకాయ సమస్యలతో పలు రకాల వ్యాధులు, మధుమేహ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చైనాలో వచ్చిన ఆర్థిక సామాజిక మార్పులతో తల్లితండ్రులు తమ ఏకైక సంతానాన్ని గారాబం చేసి పెంచడం, ముద్దు చేసి ముద్దలు తినిపించడం, పలు రకాల స్థూలకాయ ప్రేరేపిత ఆహారం అందుబాటులో ఉంచడంతో సిక్స్ పాకెట్ సిండ్రోమ్‌కు దారులు తెరిచినట్లు అయ్యింది. చైనాలో 7 నుంచి 22 ఏండ్ల వయస్సుగల పట్టణ బాలల్లో 16 శాతం స్థూలకాయ సమస్యలతో భారంగా బతుకుతున్నట్లు తేలింది. ప్రతి ఏట స్థూలకాయులు 8 శాతం పెరుగుతున్నారని, రానున్న రోజుల్లో ఈ సమస్య చైనాకు పెద్ద సంక్షోభ కారణం కావచ్చని హెచ్చరిస్తూ, "బిహేవియరల్ టైం-బాంబు"గా కూడా మారవచ్చని అంచనా వేస్తున్నారు.

బాల్య దశలో స్థూలకాయ సమస్య ఉత్పన్నం అయితే సహజంగా ఎదిగిన తరువాత కూడా సమస్య కొనసాగడం గమనించారు. చైనాలో లావుగా ఉన్న పిల్లలను చూసి పెద్దలు మురిసిపోతూ ఐశ్వర్యానికి సూచనగా భావించే ఆచారం ఉండడం విశేషం. యుక్త వయస్సులో జీరో సైజ్‌ను ఇష్టపడడంతో అధిక బరువు కలిగిన బాలికలు బరువు తగ్గించుకోవడం కష్టం అవుతున్నది. చైనా పట్టణ వాసులు అధిక ఆదాయాలను కలిగి ఉండడం, పశ్చిమ దేశాల ఆహార పదార్థాలు సులభంగా లభించడం, నిశ్చలమైన జీవనశైలి(సెడెంటరీ లైఫ్‌స్టైల్), కార్లలో తిరగడం, ఆల్కహాల్ పానీయాల సేవనం, భౌతిక శారీరక వ్యాయామం లోపించడం లాంటి పలు కారణాలతో సిక్స్ పాకెట్ సిండ్రోమ్ బారిన పడడం సాధారణం అవుతున్నది. నేడు చైనా ప్రజలు, ముఖ్యంగా తల్లితండ్రులు, నలుగురు తాతలు/ తాతమ్మలు తమ ఇంట్లోని ఏకైక సంతానాన్ని విచక్షణతో స్థూలకాయానికి దూరంగా పెంచాలని కోరుకుందాం. నేడు భారత సంపన్న కుటుంబాల పిల్లలు, యువత కూడా సిక్స్ పాకెట్ సిండ్రోమ్‌కు దూరంగా, ఆరోగ్యకర వాతావరణంలో పెరగాలని, ఇండియా మరొక సిక్స్ పాకెట్ సిండ్రోమ్ కేంద్రంగా మారకూడదని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు.. సెప్టెంబర్ నెల జీతంతో పాటు మరో డీఏ

హైదరాబాద్, ఆగష్టు 16: పంద్రాగస్టు రోజున ఉద్యోగులకు ఆర్టీసీ తీపి కబురు అందజేసింది. సెప్టెంబర్ నెల జీతంతోపాటు మరో డీఏను అందించనున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ బస్ భవన్ ప్రధాన కార్యాలయంలో ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్‌తో కలిసి బాజిరెడ్డి గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో బీడబ్ల్యూఎస్ పథకం ద్వారా త్వరలోనే ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. రానున్న రోజుల్లో 300 ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కమర్షియల్ రెవెన్యూ కోసం అతి త్వరలోనే సొంత బ్రాండ్‌తో ఆర్టీసీ జీవా వాటర్ బాటిళ్లను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఉద్యోగుల 1000 కోట్ల బకాయిలను అతిత్వరలోనే చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

1932 నాటి డెక్కన్ క్విన్ అల్బినియస్ బస్సు చరిత్రను సీఎంకు వివరిస్తానని పేర్కొన్నా?రు. హైదరాబాద్ నగరంలో ప్రధాన రోడ్డు మార్గాలలో నిజాకాలం నాటి బస్సును ప్రజల సందర్శనార్థం ప్రదర్శనలో ఉంచుతామని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లతో పాటు ఇతర సిబ్బంది ఎంతో కష్టపడి రూ.20 కోట్ల ఆదాయానికి కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ ఉత్సవాల్లో భాగంగా నిజాం రోడ్డు రవాణా విభాగంలో పనిచేసిన మాజీ ఉద్యోగులు టీఎల్ నరసింహ(97), ఎం.సత్తయ్య(92)లకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సంస్థ అధికారులు రవీందర్, వినోద్, యుగేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి ... ఎంపిపి ఈదురు రాజేశ్వరి.

మహబూబాబాద్, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి ఈదురు రాజేశ్వరి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి సూతనంగా ఏర్పడిన మండలాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు . స్వతంత్ర వజ్రోత్సవాలు గ్రామాలలో ప్రజలను,యువకులను మరియు మహిళలను భాగస్వాములు చేసి వజ్రోత్సవ వేడుకలు ఘనంగా 22వ తారీకు వరకు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎంపిటిసి లకు,సర్పంచులకు,అధికారులకు సూచించారు. ఈ వానకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభల కుండా దోమల నివారణకు ఆరోగ్య శాఖ మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారంలో భాగంగా గ్రామాలలో ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. తరువాత మన ఊరి మనబడి ప్రోగ్రాం ద్వారా పాఠశాలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయించాలని అధికారులను కోరారు. అంతేకాకుండా ఈ పనులు జరుగుతున్న గ్రామాలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు పనులను పరివేక్షించాలని సూచించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సహకారంతో మండలాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రలో అర్హత ఉండి అప్లై చేసుకున్న వారికీ ఆసరా పెన్షన్స్ లు సీఎం కెసిఆర్ మరియు మంత్రి మంజూరు ఇప్పిచడం జరిగిందని అన్నారు. త్వరలో ఈ ఆసరా పెన్షన్స్ పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు..

ఈకార్యక్రమంలో ఎంపిడిఓ బి.వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ జి రమేష్ బాబు, ఎంపిటిసి సభ్యులు ఎదునూరి శ్రీనివాస్, ఈరెంటి అనురాధ, బానోత్ విజయ, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జలగం లక్ష్మి,మండల కోఆప్షన్ సభ్యులు ముజీబ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మిరాజ్,విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మెట్టురామ్, వ్యవసాయ అధికారి కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ యాకుబ్ పాషా, ఎపీఎం నరేంద్ర కుమార్, ఇరిగేషన్ ఎఇ స్వాతి, నోడల్ హెచ్ఎం బిక్షపతి, ఐసిడిఎస్ పిఓ ఇందిరమ్మ, సర్పంచ్లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా దాల్ సరస్సు వద్ద 7500 చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు

న్యూఢిల్లీ, ఆగష్టు 16: భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ(నార్త్), ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ శ్రీనగర్ మరియు దార్జిలింగ్ హిమాలయన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా 7500 చ.కి. భారత త్రివర్ణ పతాకాన్ని శ్రీనగర్‌లోని దాల్ సరస్సు ఒడ్డున ప్రదర్శించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలు మరియు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఇది జరిగింది.

ఈ చారిత్రాత్మక ఘట్టానికి జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లెఫ్టినెంట్ గవర్నర్ తన ప్రసంగంలో జమ్మూ డ కాశ్మీర్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు మరియు రాబోయే 25 సంవత్సరాల అభివృద్ధి ప్రణాళిక గురించి మాట్లాడారు.

ఈ జెండా 80-85 కిలోల బరువు కలిగి ఉంది. 2021 ఏప్రిల్‌లో సిక్కిం హిమాలయాల్లో మొదటిసారిగా హెచ్ఎంఐ బృందం అదే జెండాను ప్రదర్శించింది. ఆ తర్వాత 15 ఆగస్టు 21న కోల్‌కతాలోని విక్టోరియా మెమోరియల్ వద్ద మరియు 31 అక్టోబర్ 2021న గుజరాత్‌లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ప్రదర్శించడం జరిగింది.

ఆ తర్వాత, అంటార్కిటికాలో జెండా ప్రదర్శించబడింది. అంటార్కిటికాలో ప్రదర్శించబడిన అతిపెద్ద జాతీయ జెండాగా ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఇప్పుడు భారతదేశ హర్ ఘర్ తిరంగ కార్యక్రమం మరియు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో నేపథ్యంలో ఈ జెండా శ్రీనగర్‌లో ప్రదర్శించబడింది.

ఈ జెండా శ్రీనగర్ చేరుకోవడానికి ముందు 80 సంవత్సరాల క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంగా 08 ఆగస్టు 2022న దార్జిలింగ్‌లో ప్రదర్శించబడింది. జెండా పరిమాణంలో చాలా పెద్దది కాబట్టి, ఇది మూడు ప్యానెల్‌లలో తయారు చేయబడింది. భద్రతా యాంకర్‌లను తగిన విధంగా అమర్చారు. తద్వారా జెండా అధిక వేగంతో వచ్చే పర్వత గాలుల నుండి అంటార్కిటికా సబ్జెరో ఉష్ణోగ్రత వరకు వాతావరణ అంత్య భాగాలను మరియు ఇతర తీవ్రమైన వాతావరణ అంశాలను కూడా తట్టుకోగలదు.

శ్రీ అనిల్ ఒరావ్, రీజినల్ డైరెక్టర్ (నార్త్) సాంప్రదాయకంగా లెఫ్టినెంట్ గవర్నర్‌కు స్వాగతం పలికారు మరియు దాల్ లేక్ శ్రీనగర్‌లో జెండాను ప్రదర్శించడానికి గలప్రాముఖ్యత గురించి మాట్లాడారు. జెడ కె ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్ కుమార్ మెహతా ఐఏఎస్, ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ సర్మద్ హఫీజ్ మరియు ఇతర సీనియర్ ప్రభుత్వ అధికారులు, ట్రావెల్ ట్రేడ్ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు వేడుకకు హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లకు ట్రావెల్ ట్రేడ్ డ హోస్పిటాలిటీ సెక్టార్ ప్రతినిధులు, హోటళ్లు, ప్రభుత్వ ప్రతినిధులు సహా అన్ని వర్గాల ప్రజలు అధికారులు, విద్యార్థులు కూడా హాజరయ్యారు.

మేకిన్ ఇండియాకు మోడీయే అడ్డంకి, ప్రచారం తప్ప చేసిన పనేమీ లేదు : పొన్నాల

న్యూఢిల్లీ, ఆగష్టు 16: ఎర్రకోట మీద నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో సొంత ప్రచారమే తప్ప నిజానికి సాధించిన ఘనతలేవీ లేవని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాని మోదీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజల రక్తంలో నరనరాన దేశభక్తి ఉందని, మోదీ కొత్తగా వచ్చి నేర్పాల్సిందేమీ లేదని మండిపడ్డారు.

ఎవరైనా మువ్వన్నెల జెండా పట్టుకోకపోతే వారు దేశద్రోహులేనా అని ప్రశ్నించారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి కాకముందు ఎప్పుడైనా తిరంగా జెండా పట్టుకుని తిరిగారా అని నిలదీశారు. ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని కాకముందు ఇచ్చిన హామీలు, వాటి అమలు గురించి ఎక్కడైనా ప్రస్తావించారా అన్నారు. మేక్ ఇన్ ఇండియా అంటూ ప్రచారం చేస్తున్న మోదీ, నిజానికి అందుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని పొన్నాల లక్ష్మయ్య మండిపడ్డారు. రాఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందంలో బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) సంస్థలో 118 ఫైటర్ జెట్స్ తయారు చేయాల్సి ఉండగా, ప్రధాని మోదీ దాన్ని ఎందుకు రద్దు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

అలాగే భారత్‌లో ఆయుధాల తయారీకి రష్యాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఈ మధ్యనే మోదీ రద్దు చేశారని అన్నారు. ప్రపంచంలో ఆయుధాలు తయారుచేస్తున్న 100 కంపెనీల్లో భారత ప్రభుత్వానికి చెందిన హెచ్ఏఎల్, ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థలు వరుసగా 46, 56, 65వ స్థానాల్లో ఉన్నాయని.. వాటిని నిర్వీర్యం చేసేలా మోదీ వ్యవహరిస్తున్నారని పొన్నాల ఆరోపించారు.

డిజిటల్ ఇండియా అంటున్న మోదీ 2011లో యూపీఏ ప్రభుత్వ హయాంలో రూ. 20 వేల కోట్లు మంజూరు చేసి ప్రతి గ్రామానికి బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ తీసుకొచ్చే పథకాన్ని మొదలుపెడితే.. ఆ ఘనత తనదిగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నిజానికి తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ రంగంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఐటీ రంగంలో భారత్ 11% వాటా కలిగి ఉందని, ఇదేమీ మోదీ ప్రధాని అయ్యాక సాధించిన ఘనత కాదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో వేసిన పునాదులతోనే దేశం ఎన్నో రంగాల్లో పురోగమిస్తోందని వ్యాఖ్యానించారు.

గత నాలుగు నెలల్లో బాల్ ఆధార్ చొరవ కింద 79 లక్షల మంది పిల్లలను నమోదు చేసిన యుఐడిఎఐ

న్యూఢిల్లీ, ఆగష్టు 16: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో (ఏప్రిల్- జులై) 0-5 ఏళ్ళలోపు 79 లక్షలమంది పిల్లలను యునీక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ (ప్రత్యేక గుర్తింపు ప్రాధికార సంస్థ) నమోదు చేసింది.

ఇది బాల్ ఆధార్ చొరవ కింద 0-5 ఏళ్ళ మధ్య ఉన్న మరింత పిల్లలను చేరుకుని, తల్లిదండ్రులు, పిల్లలు బహుళ ప్రయోజనాలను పొందడంలో తోడ్పడే నూతన ప్రయత్నంలో భాగం. మార్చి 31, 2022 చివరి నాటికి 0-5 ఏళ్ళలోపు 2,64 కోట్ల మంది పిల్లలు బాల్ ఆధార్‌ను కలిగి ఉండగా, జులై 2022 చివరికి ఆ సంఖ్య 3.43 కోట్లకు పెరిగింది.

దేశ వ్యాప్తంగా, శరవేగంతో బాల్ ఆధార్ నమోదు ప్రక్రియ పురోగమిస్తోంది. హిమాచల్ ప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాలలో 0-5 లోపు వయసుగల పిల్ల నమోదు ఇప్పటికే లక్ష్యిత వయోవర్గంలో 70%కి పైగా కవర్ చేసింది. జమ్ము డ కాశ్మీర్, మిజోరాం, ఢిల్లీ, ఆంధ్ర ప్రదేశ్, లక్షద్వీప్ సహా పలు ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పిల్లల (0-5 వయోవర్గం) నమోదు అద్భుతంగా కొనసాగుతోంది.

మొత్తం మీద, ప్రస్తుతం ఆధార్ సంతృప్తత స్థాయి దాదాపు 94%గా ఉంది. ఇక వయోజనులలో ఆధార్ శాచ్యురేషన్ స్థాయి దాదాపు 100% గా ఉంది. ఆధార్ ప్రస్తుతం జీవన సౌలభ్యం, వ్యాపార సులభతలకు ఉత్రేరకంగా ఉంది.

యుఐడిఎఐ, దాని ప్రాంతీయ కార్యాలయాలు తమ పిల్లలను బాల్ ఆధార్ చొరవ కింద నమోదు చేసుకునేందుకు ముందుకు రావలసిందిగా నిరంతరం ప్రోత్సహిస్తున్నాయి. పలు సంక్షేమ పథకాలను వినియోగించుకునేందుకు బాల్ ఆధార్ సౌలభ్యత కల్పించడమే కాక, పిల్లలు పుట్టినప్పటి నుంచీ డిజిటల్ ఫోటో గుర్తింపుగా పని చేస్తుంది.

బాల్ ఆధార్‌ను 0-5 ఏళ్ళ పిల్లలకు జారీ చేస్తారు. ఆధార్ జారీ చేసేందుకు బయోమెట్రిక్ (వేలిముద్రలు, ఐరిస్) సేకరణ అనేది కీలకమైన లక్షణం, ఎందుకంటే, ఈ బయోమెట్రిక్‌ల డి- డూప్లికేషన్ ఆధారంగా ప్రత్యేకతను నెలకొల్పడానికి ఇది అవసరం. కాగా, 0-5 వయసు గల పిల్లల ఆధార్ నమోదుకు, ఈ బయోమెట్రిక్‌లను సేకరించరు.

బాల్ ఆధార్ నమోదుకు 0-5 ఏళ్ళ వయసు మధ్య ఉన్న పిల్లల ముఖ చిత్రం, తల్లిదండ్రులు/ సంరక్షకుల బయోమెట్రిక్ ప్రమాణీకరణ (చెల్లుబాటు అయ్యే ఆధార్ కలిగి ఉండటం) ఆధారంగా నిర్వహిస్తారు. బాల్ ఆధార్ నమోదు సమయంలో రిలేషన్‌షిప్ డాక్యుమెంట్ (బాంధవ్య పత్రం) రుజువు, (ముఖ్యంగా జనన ధృవీకరణ పత్రం)ను సేకరిస్తారు.

సాధారణ ఆధార్ నుంచి బాల్ ఆధార్ భిన్నమైనదని తెలిసేందుకు, దానిని అది ఆ బాలుడు/ బాలికకు 5 ఏళ్ళు వచ్చే వరకే చెల్లుతుందనే ముద్రతో నీలం రంగులో జారీ చేస్తారు. పిల్లలకు 5 ఏళ్ళు వచ్చిన తర్వాత, తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబియు) అనే ప్రక్రియను పూర్తి చేయడానికి, ఆ బాలుడు లేదా బాలిక తన బయోమెట్రిక్ లను ఆధార్ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి.

ఎంబియు ప్రక్రియ డి- డూప్లికేషన్ ప్రక్రియ ద్వారా జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత, ఆ బాలుడు లేదా బాలికకు ఆధార్ సంఖ్యలో ఎటువంటి మార్పు లేకుండా సాధారణ ఆధార్‌ను జారీ చేస్తారు.

కోట్ల విజయభాస్కర్ రెడ్డికి టీడీపీ నేతల నివాళులు

అమరావతి, ఆగష్టు 16: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి 102వ జయంతి సందర్భంగా మంగళవారం కర్నూలు జిల్లాలో కోట్ల సర్కిల్ లోని ఆయన విగ్రహానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిసాన్ ఘాట్ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, కర్నూల్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పి.జి.రాంపుల్లయ్య యాదవ్, కోడుమూరు ఇంఛార్జి ఆకేపోగు ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ ఆకేపాగు వెంకటస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.జి.నరసింహులు యాదవ్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జి.గోపినాథ్ యాదవ్, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పి.లోక్నాథ్ యాదవ్, కోట్ల అభిమానులు పాల్గొన్నారు.

ఖైదీలకు నిజమైన స్వాతంత్ర్యం.. మంచి ప్రవర్తనతో విడుదల చేసిన ఏపీ సర్కారు

అమరావతి, ఆగష్టు 16: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను ఏపీ ప్రభుత్వం ఇవ్వాల (సోమవారం) విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ జైళ్ల నుంచి మొత్తం 175 మంది ఖైదీలను విడుదల చేస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల ముందే విడుదలైన వారిలో జీవితఖైదు పడిన 48 మంది ఖైదీలున్నారు. సత్ప్రవర్తన కారణంగా విడుదలైన ఖైదీల్లో అత్యధికులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు చెందినవారే.

రాజమండ్రి జైలు నుంచి 66 మంది విడుదల కాగా, వారిలో 55 మంది పురుషులు, 11 మంది మహిళలున్నారు. విశాఖ సెంట్రల్ జైలు నుంచి 40 మంది విడుదలయ్యారు. వారిలో 33 మంది జీవితఖైదు పడినవారున్నారు. కాగా, నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి 25 మంది ఖైదీలు ప్రభుత్వ ఉత్తర్వులతో విముక్తి పొందారు. జైల్లో కనబర్చిన సత్ప్రవర్తననే బయట కూడా కనబర్చాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా మళ్లీ లోపలేస్తామని అధికారులు హెచ్చరించారు.

కర్నాటకలో కారు ప్రమాదం.. హైదరాబాద్‌కు చెందిన అయిదుగురు మృతి

కర్నాటక రాష్ట్రం బీదర్ జిల్లా బంగూర్ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు కంటైనర్‌ను ఢీకొట్టడంతో ఈ యాక్సిడెంట్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారితో సహా ఐదుగురు చనిపోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు హైదరాబాదు బేగంపేటకు చెందినవారిగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని తెలుస్తోంది. మృతుల్లో గిరిధర్ (45), అనిత (30), ప్రియ (15), మహేశ్ (2), జగదీశ్ (35) ఉన్నారు. వీరంతా

కలబురిగి జిల్లా గంగాపూర్ కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం దత్తాత్రేయ ఆలయ సందర్శనకు జరిగింది.

పునరుద్ధరించిన జాతీయ పంచాయితీ అవార్డుల రోడ్ మ్యాప్ సంసిద్ధతపై జాతీయ రైట్ షాప్‌ను రేపు ప్రారంభించనున్న పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్

న్యూఢిల్లీ, ఆగష్టు 16: కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ రేపు న్యూఢిల్లీలో జాతీయ పంచాయితీ అవార్డుల కోసం రోడ్ మ్యాప్ సంసిద్ధతపై జాతీయ రైట్ షాప్ ను ప్రారంభించనున్నారు. పునరుద్ధరించిన జాతీయ పంచాయితీ అవార్డులపై కార్యాచరణ మార్గదర్శకాలను కూడా ఆయన విడుదల చేస్తారు.

నేషనల్ రైట్ షాప్ జాతీయ పంచాయితీ అవార్డుల అప్లికేషన్ ప్రక్రియపై లైన్ డిపార్ట్ మెంట్ లకు చెందిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల అధికారులకు ఓరియెంటేషన్ ని అందిస్తుంది, వారు దానిని క్యాస్కేడ్ మోడ్ లో పంచాయితీ రాజ్ ఇన్ స్టిట్యూషన్ ల (పిఆర్ఐలు) వరకు మరింత విస్తరించనున్నారు.

పునరుద్ధరించిన విధానం కింద, గ్రామ, బ్లాక్, జిల్లా పంచాయితీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ (వ్యక్తిగత థీమ్ వారీ పనితీరుకు), నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తం పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ (అన్ని ఇతివృత్తాల కింద మొత్తం పనితీరుకు) అనే రెండు కేటగిరీల్లో ఈ అవార్డులను అందిస్తారు.

ఆయా స్థాయిల్లోని ప్రతి థీమ్ కు సంబంధించిన థీమ్ థీమాటిక్ సెలక్షన్ కమిటీలు అవార్డు గ్రహీత పంచాయితీలను ఎంపిక చేస్తాయి. ఇది కాకుండా, గ్రామ పంచాయితీలకు కొన్ని ప్రత్యేక కేటగిరీల అవార్డులు ఇస్తారు. అవి : పునరుత్పాదక శక్తి వనరులను స్వీకరించడం , ఉపయోగించడం కోసం గ్రామ ఉర్జా స్వరాజ్ విశేష్ పంచాయితీ పురస్కార్; నికర-జీరో కర్బన ఉద్గారాలను సాధించే దిశగా ఆదర్శవంతమైన కృషి కి గానూ కార్బన్ న్యూట్రల్ విశేష్ పంచాయితీ పురస్కార్; జాతీయ పంచాయతీ రాజ్ అవార్డ్ లకు అర్హత సాధించి, తరువాతి సంవత్సరాల్లో కూడా జాతీయ పంచాయితీ అవార్డులకు షార్ట్ లిస్ట్ చేయబడిన గ్రామ పంచాయతీలకు

నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తం పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్; ఎల్ ఎస్ డి జి లు, సాధించడం లో గ్రామ పంచాయతీ లకు, అత్యుత్తమంగా పాల్గొనే రాష్ట్రం/శ్రీ/జిల్లా/బ్లాక్ పంచాయితీలకు సంస్థాగత మద్దతును అందించిన సంస్థలకు పంచాయితీ క్షమత నిర్మాణ సర్వోత్తం సంస్థాన్ పురస్కార్.

పునరుద్ధరించిన జాతీయ పంచాయితీ అవార్డులను విజయవంతంగా అమలు చేసే దిశగా, ఎంఒపిఆర్ నోడల్ కేంద్ర మంత్రిత్వ శాఖలు/ విభాగాలైన గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యం -కుటుంబ సంక్షేమం, స్త్రీ -శిశు అభివృద్ధి, త్రాగునీరు -పారిశుధ్యం, సామాజిక న్యాయం -సాధికారత ,నీటి వనరులు, నదుల అభివృద్ధి -గంగా పునరుజ్జీవనం వంటి వాటితో కలిసి పనిచేస్తోంది. ఈ నోడల్ మంత్రిత్వ శాఖలు సంబంధిత థీమ్ లపై జాతీయ స్థాయి అవార్డుల ఎంపికకు థీమాటిక్ సెలక్షన్ కమిటీలకు నాయకత్వం వహిస్తాయి ఇతర లైన్ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్ మెంట్ లు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటాయి.

ఇంతకు ముందు, 2022 జూలై 4-6 తేదీలలో, పంచాయతీరాజ్ సంస్థల్లో (పిఆర్ఐలు) సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై రోడ్ మ్యాప్ ,కార్యాచరణ ముసాయిదా ప్రణాళికపై జాతీయ రైట్ షాప్ ను రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల కోసం కూడా నిర్వహించారు.

కేంద్ర పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ 2021 డిసెంబర్ 7 న ఈ మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఎస్ డి జి ల పై పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా రూపొందించిన నివేదికను విడుదల చేశారు.

2030 నాటికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఒక మార్గంగా స్థానిక (గ్రామ పంచాయితీ) స్థాయిలో చర్య కోసం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సమీకరించే 9 అంశాలను కమిటీ తన నివేదికలో గుర్తించింది. ఈ తొమ్మిది ఇతివృత్తాలు (1) పేదరిక రహిత ,మెరుగైన జీవనోపాధి గ్రామం, (2) ఆరోగ్యవంతమైన గ్రామం, (3) బాలలకు స్నేహపూర్వక గ్రామం, (తిల) నీరు తగినంత కలిగిన గ్రామం, (5) పరిశుభ్రమైన ,హరిత గ్రామం, (6) గ్రామంలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, (లతితితి) సామాజికంగా సురక్షితంగా ఉన్న గ్రామం, (లతితితి) సుపరిపాలన కలిగిన గ్రామం (తిలీ) మహిళా-స్నేహపూర్వక గ్రామం (ఇంతకు ముందు ఎన్ జండర్డ్ విలేజ్ గా పిలిచే వారు).

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ప్రధాన పథకాలు/కార్యక్రమాలను అమలు చేయడంలో పంచాయితీలు కీలక పాత్ర పోషిస్తాయి. పంచాయితీలను అవార్డుల రూపంలో ప్రోత్సహించడం అనేది అభివృద్ధి ప్రణాళికలను సంపూర్ణంగా అమలు చేయడం కోసం కఠరోగ్యవంతమైన ,పోటీతత్వ పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో అంతర్భాగం. అందువల్ల, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జిఎస్ఎ) కేంద్ర ప్రాయోజిత పథకం ప్రధాన భాగాలలో ఒకటైన పంచాయితీల ప్రోత్సాహక పథకం కింద జాతీయ పంచాయితీ అవార్డుల ద్వారా ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయితీలు / రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలను పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ (ఎంఓపిఆర్) ప్రోత్సహిస్తోంది. 1993 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 గుర్తుగా ఏటా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గా జరుపుకునే ఏప్రిల్ 24న ఈ అవార్డులను ప్రదానం చేస్తారు.

పంచాయితీ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా ఒక క్రమబద్ధమైన ప్రణాళిక,అమలు, పర్యవేక్షణ ,జవాబుదారీతనం కోసం పిఆర్ఐ లను పురోగమింప చేయడానికి బ్లాక్, డిస్ట్రిక్ట్, స్టేట్/యుటి నేషనల్ లెవల్ లో అవార్డుల పోటీ కి సంబంధించి బహుళ స్థాయి యంత్రాంగం ఏర్పాటు చేయడానికి జాతీయ పంచాయితీ అవార్డులను పునరుద్ధరించడం జరిగింది, ఇది 9 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (వత్రీ ఎస్ డి జిలు) థీమ్ లతో సమలేఖనం చేయబడింది:

పిఆర్ఐల ద్వారా ఎస్ డీ జి ల స్థానికీకరణ' ప్రక్రియను ప్రోత్సహించి 2030 నాటికి ఎల్ ఎస్ డీ జి ని సాధించడం ప్రాముఖ్యత గురించి పిఆర్ఐలకు అవగాహన కల్పిస్తారు.

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం.. సీఎం జగన్

అమరావతి, ఆగష్టు 16: రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం జిల్లాలోని అచ్యుతాపురం సెజ్ లో ఏటీసీ టైర్ల పరిశ్రమను సీఎం జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ? దేశం కంటే ఏపీ జీడీపీ ఎక్కువగా ఉందన్నారు. గతంలో రాష్ట్రం వైపు చూడని వారు.. ఇప్పుడు ఫ్యాక్టరీలు పెడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడూ రాష్ట్రంలో అడుగు పెట్టని ఆదాని.. తాను సీఎం అయ్యాకే.. ఆదాని అడుగులు ఏపీ వైపు పడ్డాయన్నారు.

కృష్ణమ్మ పరవళ్లు.. శ్రీశైలం, సాగర్‌కు భారీగా వరద

శ్రీశైలం , ఆగష్టు 16: కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నది. భారీ వానలు, వరదలతో కృష్ణానదిపై అన్ని జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం జలాశయానికి 4,36,896 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. పది గేట్లను ఎత్తివేసి అధికారులు 4,47,896 క్యూసెక్కుల వరదను దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకుగాను 884.40 అడుగులు, గరిష్ఠస్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలకు గాను 212.4385 నీరు నిల్వ ఉన్నది. కుడి, ఎడమగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

ఏపీ పవర్ హౌస్ నుంచి 29,200, తెలంగాణ పవర్ హౌస్ నుంచి 33,921 క్యూసెక్కులు, స్పిల్‌వే నుంచి 3,67,225 క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది. మరో వైపు నాగార్జున సాగర్‌కు 3.69లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నది. 26 గేట్లను ఎత్తివేసి 3.17లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. 18గేట్లను పది అడుగులు, ఎనిమిదిగేట్లను ఐదు అడుగుల మేర ఎత్తివేశారు. డ్యామ్ పూర్తిస్థాయినీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 586 అడుగులు. పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. 300 టీఎంసీల నీరు నిల్వ ఉండగా.. ప్రాజెక్టు నుంచి మొత్తం 3.69లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్నది.

జాతీయగీత ఆలాపన

కామారెడ్డి, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): జాతీయగీతం ఐక్యతను చాటుతోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని నేతాజీ రోడ్డులో మంగళవారం జరిగిన జాతీయ గీతాలాపన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కామారెడ్డి పట్టణంలో 14 జంక్షన్ లలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమం విజయవంతమైదని చెప్పారు. వ్యాపారులు, రైతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు సహకారం అందించారని పేర్కొన్నారు. ఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా వజ్రోత్సవాల నిర్వహణలో ముందంజలో ఉండాలన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజీ, నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి వారు ఎన్నో త్యాగాలు చేయడం వల్లే స్వతంత్ర ఫలాలను పొందామని చెప్పారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పూలమాలలు వేశారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవి, వైస్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు రాజేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దేశంలో సుపరిపాలన అభివృద్ధికి మారు పేరుగా వాజ్ పాయ్ ..పెదగాని సోమయ్య,నియోజకవర్గ ఇన్చార్జి.

మహబూబాబాద్, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): తొర్రూర్ పట్టణ కేంద్రంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర వేజ్ బోర్డు చైర్మన్ సామ వెంకట్ రెడ్డి లు సంయుక్తంగా మాట్లాడుతూ వాజ్ పాయ్ గారి సేవలు స్ఫూర్తి దాయకం అని తెలిపారు.ధేశంలో సుపరిపాలన అభివృద్ధి కి మారు పేరుగా వాజ్ పాయ్ గారి పాలన కొనసాగింది అని తెలిపారు.ధేశంలో టెలీ కమ్యూనికేషన్ రంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి ఇంటర్ నెట్ ను దేశంలో ప్రతీ గ్రామానికి అందించిన ఘనత వాజ్ పాయ్ ది అని తెలిపారు.నీతి, నిజాయితీ, నిరాడంబర జీవితాన్ని గడిపిన వాజ్ పాయ్ జీవితం నేటి తరం రాజకీయ నేతలకు ఆదర్శనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,పూసాల శ్రీమాన్,జలగం వెంకన్న,పులేందర్, అలిసేరి రవిబాబు, బొచ్చు నురేష్,బి.కుమార్, రాజేష్, నవీన్,యాకన్న,వినయ్ శర్మ,రవి,సాయి,శెఖర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

మదినిండా మువ్వన్నెల జెండా.. సామూహిక జాతీయ గీతాలాపన..

వరంగల్, ఆగష్టు 15: దేశభక్తి ఉట్టిపడింది.. జాతీయభావం తొణికిసలాడింది.. మది నిండా మువ్వన్నెల జెండా మురిసింది..75 ఏళ్ల స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తా వద్ద ఉదయం 11.30 గంటలకు ప్రజాప్రతి నిధులు, విద్యార్థులు, యువతీ యువకులు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, యూనివర్సిటీలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, తదితర షాపుల యజమానులు ఎక్కడి వారు అక్కడే సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. దీంతో మదినిండా జాతీయ సమైక్యతను నింపుకొని జై జై మాతభారత మాత.. జై జవాన్‌జై కిసాన్.. అంటూ నినాదాలతో మరోమారు పట్టణం మారుమోగింది.. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, ఏసీపీ క్రిష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, సీఐ శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతి నిధులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దేశాభిమానం పెంపొందించే విధంగా వజ్రోత్సవ వేడుకలు - జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపల్ రెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు, 16(నేటి నిజం ప్రతినిధి): జాతీయ సమైక్యత దేశాభిమానం పెంపొందించే విధంగా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపల్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భారీ ఎత్తున జాతీయ గీతాలాపన వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ శరత్ తెలిపారు. దీనిలో భాగంగా సంగారెడ్డి ఎక్స్ రోడ్ పోతిరెడ్డిపల్లి లోని జాతీయ రహదారిపై ఉద్యోగులు వివిధ సంఘ నాయకులు పాఠశాల విద్యార్థులతో భారీ జాతీయ గీతాలాపన నిర్వహించామన్నారు. స్వతంత్ర భారతదేశంలో అన్ని జాతులు కులాలు మతాలు ఉన్నాయని, అందరూ సర్వమత సమానంతో మెలిగే విధంగా ఐక్యత చాటాలని తెలిపారు. నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి పెంపొందించుకుని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేదుకు ఈ వజ్రోత్సవ వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, అందోల్ శాసనసభలు చంటి క్రాంతి కిరణ్, అదనపు కలెక్టర్లు, డి సి ఎం ఎస్ శివకుమార్, జిల్లా అధికారులు, విద్యార్థులు, వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ విద్యుత్.. దేశానికే రోల్ మోడల్

హైదరాబాద్, ఆగష్టు 16:తెలంగాణ విద్యుత్ దేశానికే రోల్ మోడల్ అని టీఎస్ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేసి, ప్రసంగించారు. ఎనిమిదేండ్లలో రాష్ట్రంలో విద్యుత్ రంగం అభివృద్ధి కోసం రూ.36,918 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. 26.90 లక్షల పంపుసెట్లకు 24 గంటలూ ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను నిర్మించామని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని ఈవీ చార్జింగ్ స్టేషన్లకు సరిపడా విద్యుత్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎస్ ట్రాన్స్‌కో జేఎండీ సి.శ్రీనివాసరావు, డైరెక్టర్లు జి.నర్సింగ్‌రావు, టి.జగత్‌రెడ్డి, జె.సూర్యప్రకాశ్, బి.నర్సింగ్‌రావు, టీఎస్ జెన్‌కో డైరెక్టర్లు టీఆర్‌కే రావు, సీహెచ్ వెంకటరాజం, సచ్చిదానందం, ఎస్.అశోక్‌కుమార్, బి.లక్ష్మయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎస్‌పీడీసీఎల్ కార్యాలయంలో..

హైదరాబాద్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో టీఎస్ ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంస్థ డైరెక్టర్లు టీ. శ్రీనివాస్, కె.రాములు, జి.పర్వతం, సీహెచ్. మదన్‌మోహన్ రావు, స్వామిరెడ్డి, నరసింహా రావు, జి.గోపాల్, సీవీవో కె.మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పవర్ గ్రిడ్ హెడ్ క్వార్టర్స్‌లో..

సికింద్రాబాద్‌లోని పవర్‌గ్రిడ్ ఎస్ఆర్‌టీఎస్-1 (సదర్న్ రీజియన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్) హెడ్ క్వార్టర్స్‌లో ఎస్ఆర్‌టీఎస్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీవాత్సవ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో చీఫ్ జీఎం ఎన్‌వీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యామండలిలో..

మాసబ్ ట్యాంకులోని తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయ ఆవరణలో చైర్మన్, ప్రొఫెసర్ లింబాద్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి శ్రీనివాసరావు, మండలి సభ్యులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన జాతీయ రహదారి.. జలదిగ్బంధంలో 25 గ్రామాలు

వరంగల్, ఆగష్టు 16: ఇటీవల కురిసిన వర్షాలకు గోదావరి ఉధృతంగా పెరుగుతుండడంతో వాజేడు మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి క్రమేపి పెరుగుతూ ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద 15.330 మీటర్లకు చేరుకుంది. దీంతో నూతన ప్రాంతాలు జలమయమయ్యాయి. 163 జాతీయ రహదారి చీకుపల్లి గ్రామం వద్ద నీట మునగడంతో 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి రవాణా సౌకర్యం స్తంభించింది. అదేవిధంగా తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం గ్రామం వద్ద 163 జాతీయ రహదారి నీట మునగడంతో అంతర్ రాష్ట్ర రాకపోకలకు అంతరాయం కలిగింది.

మదినిండా దేశభక్తి.. జాతీయ గీతాలాపనతో పులకించిన భారతావని

వరంగల్, ఆగష్టు 16: : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 75 ఏళ్ల స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మదినిండా దేశభక్తితో ఉదయం 11.30 గంటలకు జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కార్మికులు సామూహిక గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, పాఠశాల, కళాశాల విద్యార్థులు, కార్మిక, ప్రజా, వివిధ సంఘాలు, ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆఫీసుల్లో అధికారులు, సిబ్బంది ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయ గీతం జనగణమన గీతపాలన చేశారు. అదేవిధంగా జయశంకర్ జిల్లాలోని 11 మండలాల్లోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ప్రధాన రహదారులపై ర్యాలీగా వచ్చి జాతీయ గీతాలాపనలో పాల్గొని జాతీయ సమైక్యతను చాటి చెప్పారు.

విజయవంతంగా సామూహిక జాతీయ గీతాలాపన.....

మహబూబాబాద్, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పి చైర్ పర్సన్ అంగోతు బిందు, జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి పాల్గొని జాతీయ గీతాలాపన చేసారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 75 ఏళ్ల స్వతంత్ర భారత వజ్రోత్సవాలను జరుపుకుంటున్నామని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండు వారాలపాటు వజ్రోత్సవాలను రోజుకొక కార్యక్రమం చేపట్టి ఘనంగా నిర్వహించాలని తెలిపారని, అధికారులు, ప్రజలు మమేకమై స్వాతంత్ర్య ఉద్యమం చేసిన మహనీయులను స్మరించుకొంటూ ఆ స్ఫూర్తిని యువతలో, ప్రజల్లో తీసుకెళ్లి భావితరాలకు స్వాతంత్ర్య ఫలాలు అందించడానికి కృషిలో భాగంగా 15 రోజుల ఈ కార్యక్రమంలో 75 ఏళ్లు పూర్తి చేసుకొని సోమవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నామని, ఈ రోజు నిర్వహించుకున్న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో వేలాదిగా విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎమ్మెల్యే, మునిసిపల్ చైర్మన్ పాల్గొన్నారని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని, ఆ రోజు ఎవరికి వారు మాకెందుకు అనుకుంటే స్వాతంత్ర్యం వచ్చేది కాదని, పరాయి దేశస్తుల పాలనలో మనం ఉండొద్దు, మన సొంత గడ్డమీద మనమే స్వయంగా ఈ దేశాన్ని పరిపాలించుకోవాలని, తద్వారా పేదలకు, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం జరుగుతుందని చెప్పి మహాత్మాగాంధీ లాంటి వాళ్లు త్యాగాలు చేసి కుటుంబాలను త్యజించి మరి ఈ దేశాన్ని స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని, ఆ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణను సాధించుకున్నారని, 8 ఏళ్ల తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని, దీనిని కొనసాగించే క్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉండి ఈ జిల్లాను, ఈ ప్రాంతాన్ని, ప్రాంత ప్రజలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయుటకు కంకణబద్ధులై మరొక్కసారి పునరంకిత మవుదామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, ఆర్డిఓ కొమురయ్య, ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు.

కృష్ణయ్య కుటుంబానికి వద్దిరాజు సానుభూతి

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): టీఆర్ఎస్ నాయకుడు తమ్మినేని కృష్ణయ్య పాశవిక హత్య పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రగ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన కృష్ణయ్య అంతిమ యాత్ర కు ఆయన హాజరు కావాలని అనుకున్నా.. చివరి నిమిషంలో పర్యటన వాయిదా పడింది. కృష్ణయ్య హత్యను ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో గుండె ధైర్యం తో ఉండాలని సూచించారు. హత్యకు పాల్పడిన దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పోలీసులను కోరారు.

ఉప్పొంగిన దేశభక్తి.. సామూహిక జాతీయ గీతాలాపన..

మహబూబ్‌నగర్ ,ఆగష్టు 16: భారత స్వతంత్ర 75వ వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లాలో విజయవంతమైంది. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జిల్లా ఇన్ ఛార్జి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆధ్వర్యంలో దేశభక్తి ఉప్పొంగేలా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ? దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారిని, వారి కృషిని, కారణాలను నేటి యువత క్షున్నంగా తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ జిల్లాలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పాల్గొంటున్నందు వల్లనే విజయవంతం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రాములు, మున్సిపల్ చైర్మన్ కే.సి నరసింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతు బంధు కో ఆర్డినేటర్ గోపాల్ యాదవ్, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు సత్యం యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఆర్డిఓ అనిల్ కుమార్, ప్రత్యేక కలెక్టర్ పద్మశ్రీ, డీఎస్పీ మహేష్, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, స్వాతంత్ర సమర యోధుడు వకీల్ భీమయ్య, పలువురు జిల్లా అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచానికి సరికొత్త సిద్ధాంతాన్ని అందించిన గాంధీజీ : మంత్రి జగదీష్ రెడ్డి

యాదాద్రి భువనగి, ఆగష్టు 16: అహింసాయుత మార్గాన్ని ఆయుధంగా మలచుకుకొని.. ప్రపంచానికి సరికొత్త సిద్ధాంతాన్ని అందించిన యోధుడు గాంధీజీ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లో సామూహిక జాతీయగీతాలాపనలో పాల్గొని మాట్లాడారు.

అహింస అనే ఆయుధంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు.

అలాంటి మహనీయుల గొప్పతనాన్ని నేటి తరానికి తెలియ జెప్పాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అన్నారు. అందులో భాగంగానే వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు.

గాంధీజీని అగౌరపరిచేలా కొన్ని దుష్ట శక్తులు బయలు దేరాయన్నారు. వాటన్నింటికి చరమ గీతం పాడి వర్తమాననికి స్వాతంత్ర్య సంగ్రామం, దాని విశిష్టతను నేటి తరాలకు అందించాలనే బృహత్తర ఆలోచన తోటే వజ్రోత్సవాలకు సీఎం కేసీఆర్ అంకురార్పణ చేశారన్నారు.

కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, శాసనమండలి సభ్యుడు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే కిశోర్ కుమార్,శానంపూడి సైదిరెడ్డి, నోముల భగత్, బొల్లం మల్లయ్య యాదవ్, మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జ్ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం: మంత్రి పువ్వాడ

- ముప్వన్నల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక
- స్వాతంత్రోద్యమ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు
- అదే దృఢ సంకల్పంతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా ముందుకు తీసుకుపోతున్నరు
- వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ గీతాలాపన

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

హైదరాబాద్ లోని అధికార నివాసంలోని కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని గీతాలాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ....ఈ ముప్వన్నల జెండా మన ఆత్మగౌరవానికి ప్రతీక అని వ్యాఖ్యానించారు. జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన అహింసా మార్గంలో నడిచిన ఆ స్వాతంత్రోద్యమ స్ఫూర్తితోనే కేసీఆర్ ఉద్యమాన్ని ఉరుకలెత్తించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని వివరించారు.

అదే దృఢ సంకల్పంతో అన్ని రంగాలలో గొప్పగా ముందుకు తీసుకుపోతున్నారని, అనేక అంశాలలో దేశం మొత్తానికి మన రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు.

అంతకు పూర్వం బ్రిటీష్ పాలనలో స్వాతంత్ర్య ఉద్యమకారులు దయనీయ జీవితాలు గడిపారని, ఈ 75ఏండ్లలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని, చాలా మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో ముందుందని, నాటి ఉద్యమ పటిమతో కొట్లాడి సాధించి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ, అభివృద్ధి సమానంగా పయనిస్తున్నాయి అన్నారు.

75 వ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పాల్వంచ బ్రహ్మ కుమారి పద్మజ

- నేటి గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న పద్మజ

భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 16 (నేటినిజం ప్రతినిధి) :75వ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆమె మాట్లాడుతూ ఈ స్వేచ్ఛ వాయువులను అందించిన త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకొని భారతదేశాన్ని బంగారు దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు.

అనంతరం వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారిని అభినందించారు వేడుకల్లో నృత్యం చేసిన చిన్నారులకు ఆత్మీయ అభినందనలు తెలిపారు.

మనం ఈ భారత దేశంలో పుట్టడమే అదృష్టమని ఈ పుణ్యభూమిలో దేవతలు నడియాడారని ఇలాంటి దేశం రుణం తీర్చుకోవాలి అంటే ప్రతి ఒక్కరం భగవంతునికి దగ్గరగా జీవించాలని ఆమె కోరారు.

ప్రతి ఒక్కరు మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని ప్రశాంతమైన జీవితాన్ని గడించాలని దానికోసం బ్రహ్మాకుమారీస్ పాల్వంచ వారిచే ఉచితంగా నేర్పుతుంది. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కె.ఎస్.పి ఎరోడ్ లో

గల మన మెడిటేషన్ సెంటర్ ను సందర్శించాలని వివరాలకు 9246777886 కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె అన్నారు.

భక్త రామదాసు కళా క్షేత్రంలో కవి సమ్మేళనం

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలు మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం నందు కవి సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖమ్మం

నగర మేయర్ నీరజ, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ మధుసూదన్, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లక్ష్మీ ప్రసన్న, కవులను శాలువా కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజ్ మంజూరు పట్ల మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ ప్రధాన వైద్యశాల సిబ్బంది, టిఎన్జివోఎస్ నాయకులు

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరుకు విశేష కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ సూపరిండెంట్ బి.వెంకటేశ్వరరావు, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అప్జల్ హాసన్, కార్యవర్గం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ కళాశాల మంజుతుతో ఖమ్మం జిల్లా కీర్తి ప్రతిష్టలు మరింతగా పెరిగాయని, వైద్య రంగం మరింత బలోపేతం అయ్యేందుకు అవకాశాలు మెందుగా ఉన్నాయని వివరించారు.

సామాన్యులకు ప్రభుత్వ వైద్యం విరివిగా అందించేందుకు సకల సౌకర్యాలు కల్పించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం సమకూర్చిన రోగ నిర్ధారణ పరికరాలతో సామాన్యులకు మెరుగైన, నాణ్యమైన విద్య సేవలు అందిస్తూ, అన్ని చికిత్సలు చేసి ప్రభుత్వ లక్ష్యంను కాపాడాలని మంత్రి పువ్వాడ వారికి సూచించారు.

మంత్రిని కలిసిన వారిలో హాస్పిటల్ డాక్టర్ కృప ఉషశ్రీ, డాక్టర్ సీతారాం నాయక్ (కార్డియాలజిస్ట్), డాక్టర్ సురేష్, నర్సింగ్ సూపరిండెంట్ డి.సుగుణ, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్, ఉపాధ్యక్షులు సందగిరి శ్రీనివాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాస్ జ్యోతి, ఎస్.మేరీ, స్వప్న, అశ్విని రెడ్డి, సబియా బేగం, ఝాన్సీ, బేబీ లావణ్య, రామారావు, రహీం, అబీబ్, సత్యనారాయణ, రాకేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): మంగళవారం నేలకొండపల్లి మండలంరాజేశ్వరపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో మానసిక ఉత్తేజాన్ని నింపుతాయని పిల్లలు రోజు సుమారుగా రెండు గంటల సమయం ఆటలు తప్పనిసరిగా ఆడాలని దీనివల్ల శారీరకంగా గాని మానసికంగా గాని పిల్లలు దృఢంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోతు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ ద్వారా మాత్రమే గొల్ల, కురుమల కు లబ్ది

జియంపియస్ రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, గొల్ల, కురుమ సంఘాలు ఎకీగ్రీవ తీర్మానం×

మహబూబాబాద్, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం గొల్ల, కురుమల అకౌంట్ లలో కి డైరెక్ట్ గా నగదు బదిలీ చేయడం ద్వారా మాత్రమే అవినీతి కి తావు లేకుండా కుటుంబాలకు న్యాయం జరుగుతుందని, కావున నగదు బదిలీ కోసం జరిగే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు నిలుస్తామని, ప్రత్యక్షంగా పాల్గొంటామని ×కాంగ్రెస్, టిడిపి,సిపిఎం, బియస్ పి, యంసిపిఐయు, పార్టీ ల జిల్లా నాయకత్వం, కురుమ సంఘం, తెలంగాణ యాదవ మహాసభ, సామాజిక వేత్తలు, అభ్యుదయ వాదులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నేతలు×, ×సోసైటీల డైరెక్టర్లు× పెద్దలు రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొని తమ మద్దతు తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐఎంఏ హాల్ లో సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం 220 సోసైటీలలో 23,534 మంది సభ్యులు ఎంపిక చేయగా ఇప్పటి వరకు మొదటి విడత పూర్తి చేశారు. ఇంకా 11,868 మంది సభ్యులకు ఇప్పుడు గ్రౌండింగ్ చేయాల్సి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 3,39,980 మంది సభ్యులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉంది. గత పంపిణీ లో మధ్య దళారులు, కొంత మంది పశు వైద్య అధికారులు బాగు పడ్డారు తప్ప గొల్ల, కురుమల కు లాభం జరుగలేదని అభిప్రాయపడ్డారు. గ్రౌండింగ్ చేయటం రాజకీయ ప్రయోజనాల కోసం, ఎన్నికల స్టంట్ లో భాగంగా కాకుండా గొల్ల, కురుమ ల కుటుంబాల అభివృద్ధి కి చిత్తశుద్ధి తో ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ రైతు బంధులాగా, దళిత బంధు లాగా డైరెక్ట్ గా గొల్ల, కురుమ ల ఎకౌంటు లలో కి నగదు బదిలీ చేయాలని ఇందు కోసం జరిగే ఉద్యమానికి సంపూర్ణ మద్దతుగా నిలబడి ప్రత్యక్ష భాగస్వామ్యం అవుతామని వక్తలు పేర్కొన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో నగదు బదిలీ పథకం ఆవశ్యకత ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ వివరిస్తూ, గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని స్థానిక యం యల్ ఏ లకు, మండల జడ్పిటిసి లకు ప్రజాప్రతినిధులకు రిప్రజెంటేషన్ లు ఇవ్వాలని రాష్ట్రస్థాయిలో పశువర్ధక శాఖ మంత్రి కి ముఖ్యమంత్రికి పత్రం అందజేయడంతో పాటు కింది స్థాయిలో వివిధ స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమాలు చేసి నగదు సాధించేవరకు అందరం మీ పోరాటానికి మద్దతుగా ఉంటామని అందరూ హామీ ఇచ్చారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొండపల్లి రామచందర్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయకాంత్, ఎంసీపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోడి శీను, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు బీర అశోక్ లు మాట్లాడారు సంఘం చేసే ప్రతి పోరాటానికి మా పార్టీల మద్దతు ఉంటది అని ఆమె ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐతే ఉపేందర్, ముదిగిరి సమ్మయ్య, జంగిలి హరిప్రసాద్, గుండెబోయిన ఉప్పలయ్య, పయ్యావుల మల్లయ్య, చెలగొల్ల మల్లయ్య, గాడిదుల సోమలింగం, చిన్నాలకట్టయ్య, ఇమ్మడి గోవింద్, పరుషబోయిన మహేష్, అమడగాని రఘు ,ఎడ్ల శీను, ఎర్ర శీను, రామకృష్ణ, మహేందర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యనమాల కిరణ్, మహేందర్ లు తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, ఆగష్టు 16: దేశ ప్రజలకు కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా 76వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ అమిత్ షా ట్వీట్ చేశారు. "భారతదేశ సంస్కృతి, శక్తివంతమైన ప్రజాస్వామ్య సంప్రదాయం మరియు గత 75 సంవత్సరాలలో సాధించిన విజయాల గురించి గర్వించదగ్గ రోజు ఇది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మనకు స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన స్వాతంత్ర్య సమరయోధులకు, దేశ రక్షణ కోసం సర్వస్వం త్యాగం చేసిన మన వీర జవాన్లకు నా నివాళు లర్పిస్తున్నాను" అని శ్రీ అమిత్ షా పేర్కొన్నారు.

దేశ ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ భారత దేశం అన్ని రంగాల్లో స్వావలంబన సాధించాలన్న స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలలు సాకారం చేస్తున్నారని శ్రీ అమిత్ షా అన్నారు.

స్వాతంత్ర్య శతాబ్ది సంవత్సరం నాటికి భారతదేశాన్ని మరోసారి 'విశ్వగురువు' గా మార్చేందుకు జరుగుతున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను అని శ్రీ అమిత్ షా అన్నారు.

ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం వేములవాడ అర్బన్ మండలం అరెపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఇటిక్యాల నవీన రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో మంగళవారం ఉదయం 11-30 నిమిషాలకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన రాజు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించిన స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయులను గుర్తుచేసుకుంటూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ గీతాలాపన కార్యక్రమ చేయడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన

మెదక్, ఆగష్టు 16: నేటినిజం ప్రతినిధి):జాతీయ గీతాలాపనలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమాసింగ్, జిల్లా అధికారులుస్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్?లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతంగా జరిగింది. మెదక్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైకుల ద్వారా జాతీయ గీతం వినిపించగానే జిల్లా అదనపు కలెక్టర్లు రమేష్, ప్రతిమా సింగ్‌తో పాటు జిల్లా శాఖ అధికారులు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జిల్లా నాయక్, జిల్లా ట్రెజరీ అధికారి చిన్న సాయిలు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ రజాక్, జిల్లా మత్స్య శాఖ అధికారిణి రజని, జిల్లా కలెక్టరేట్ ఏవో బలరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర నేటి తరానికి స్ఫూర్తి దాయకం

-కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

సామూహిక జాతీయ గీతాలాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర్య పోరాటయోధుల చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వేములవాడ కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం తిప్పాపురం లో వేములవాడ పోలీస్ వారు నిర్వహిస్తున్న సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమంలో కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమం చేయడం చాలా అభినందదాయకమని ఆయన అన్నారు. బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయులను గుర్తు చేసుకుంటూ ఈ జెండా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని వారు అన్నారు. వాడవాడలా జాతీయ జెండాను ఎగిరేసి వారి భక్తి భవాని చాటారని వారన్నారు. పోలీసు వారు నిర్వహిస్తున్నటువంటి దానికి వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, మోడిగే చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్, చిలకల తిరుపతి, పులి హరిప్రసాద్, తంగేళ్ల గణేష్, అక్కనపెల్లి నరేష్, మర్రిపెల్లి రాజు, వస్తాది కృష్ణ గౌడ్, గడ్డం రేణుక, నాగుల మహేష్, తదితరులు ఉన్నారు.

శతాబ్ది ఉత్సవాల నాటికి ఇండియా శక్తివంతమైన దేశంగా ఎదగాలి : మంత్రి గంగుల

కరీంనగర్ , ఆగష్టు 16: భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ఇండియా సూపర్ పవర్‌గా ఎదగాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.

సామూహిక గీతాలాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని గీతా భవన్ వద్ద నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో విద్యార్థులు, నగరవాసులతో కలిసి వారు సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 15 రోజులపాటు ఉత్సవాలను నిర్వహించుకోవాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారన్నారు. నేటి తరానికి స్వాతంత్ర్య ఉద్యమం గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గాంధీజీ చరిత్రను నేటితరానికి తెలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో గాంధీ సినిమాను ప్రదర్శిస్తున్నామని వారు తెలిపారు.

సూపర్ పవర్ అంటే అమెరికా, రష్యా దేశాలు అని, అణ్వస్త్రాలు, జెట్ విమానాలు, బాంబర్స్ ఉంటేనే సూపర్ పవర్ దేశాలు అని మేము చదువుకున్నాం. అయితే రాబోయే 25 సంవత్సరాల వరకు భారతదేశం సూపర్ సాఫ్ట్ పవర్ కావాలని, సూపర్ సాఫ్ట్ పవర్ అంటే విద్య, విజ్ఞానం, వ్యవసాయం, ఇండస్ట్రీస్ అన్నారు.

భారత దేశాన్ని సూపర్ సాఫ్ట్ పవర్ గా తీర్చి దిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. 8 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించి యావత్ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు.కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ,సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

భారత్ పిల్లల మరణాలను తగ్గించడంలో వేగంగా అడుగులు వేస్తోంది. 2014లో ప్రతి వెయ్యి సజీవ జననాలకు 45 మరణాలు ఉండగా, 2019లో 35కి తగ్గింది: డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

న్యూఢిల్లీ, ఆగష్టు 16: 2014 ఏడాదిలో ప్రతి 1000 మంది శిశువుల సజీవ జననాలకు మరణ రేటు 45 ఉండగా 2019లో ఈ సంఖ్య 35కి తగ్గించడంలో భారతదేశం వేగవంతమైన పురోగతిని సాధించిందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. నేడు ముంబైలో ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ కాంక్లేవ్, పాలన్ 1000 నేషనల్ క్యాంపెయిన్ మరియు పేరెంటింగ్ యాప్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ విషయాన్ని ప్రకటించారు.

నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం డ పోషకాహారం) డాక్టర్. వినోద్ కె పాల్ కూడా పాల్గొన్నారు.

పిల్లల జీవితంలోని ప్రారంభ దశలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని, వాటి ప్రభావం జీవితకాలం ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. "శిశువు యొక్క మెదడు అభివృద్ధి ప్రక్రియ గర్భధారణ సమయంలో ప్రారంభమవుతుంది. గర్భిణీ స్త్రీ ఆరోగ్యం, పోషకాహారం మరియు పర్యావరణం ద్వారా ప్రభావితమవుతుంది. పుట్టిన అనంతరం, శారీరక ఎదుగుదల కాకుండా, మానవ శిశువు యొక్క మెదడు అభివృద్ధి దాని భవిష్యత్తు స్థాయి మేధస్సు మరియు జీవన నాణ్యతకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. ఈ ప్రయాణంలోని ప్రతి రోజు ప్రత్యేకమైనది. శిశువు అభివృద్ధి చెందడం, ఎదుగుదల, నేర్చుకునే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది కేవలం ఇప్పుడు మాత్రమే కాదు, జీవితాంతం ఉంటుంది. తల్లి ఆరోగ్యంతో సంక్లిష్టంగా ముడిపడి ఉన్నందున పిల్లల మనుగడను ఒంటరిగా పరిష్కరించలేమని అర్థం చేసుకోవాలి. అందువల్ల, పిల్లల మనుగడను మెరుగుపరచడానికి క్లిష్టమైన జీవిత దశలలో సంరక్షణను నొక్కి చెప్పే 'కంటినమ్ ఆఫ్ కేర్' భావన జాతీయ కార్యక్రమం క్రింద అనుసరించబడుతోంది.

గర్భం దాల్చినప్పటినుంచి మొదటి వెయ్యి రోజులు పిల్లల జీవితంలో మొదటి రెండు సంవత్సరాలను కూడా కలిగి ఉంటుందని, ఈ కాలంలో ఎదుగుతున్న పిల్లలకు సరైన పోషకాహారం, ప్రేమ, సహాయం అవసరమని ఆమె పేర్కొన్నారు. "మొదటి వెయ్యి రోజులు పిల్లల శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ఆరోగ్యానికి గట్టి వేదికను ఏర్పరుస్తుంది" అని ఆమె అన్నారు.

"జాతీయ ఆరోగ్య మిషన్ (ఔఊఓ) క్రింద పిల్లల ఆరోగ్య కార్యక్రమం సమగ్రంగా సమగ్ర జోక్యాలను కలిగి ఉంది, ఇది పిల్లల మనుగడను మెరుగుపరిచింది మరియు శిశు మరియు ఐదు సంవత్సరాలలోపు మరణాలకు దోహదపడే కారకాలను వరిష్కరించింది. అందువల్ల, ప్రాథమిక, మొదటి రెఫరల్ యూనిట్లు, తృతీయ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు వంటి వివిధ స్థాయిలలో ఆరోగ్య సౌకర్యాల ద్వారా, కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా మరియు ఆరోగ్య సదుపాయాల ద్వారా కీలకమైన సేవలు ఇంట్లోనే అందుబాటులో ఉండేలా మా జాతీయ ఆరోగ్య మిషన్ నిర్ధారిస్తుంది" అని ఆమె చెప్పారు.

పాలన్ 1000 జాతీయ క్యాంపెయిన్, పేరెంటింగ్ యాప్ గురించి:

'పాలన్ 1000 మొదటి వెయ్యి రోజుల ప్రయాణం', జీవితంలోని మొదటి 2 సంవత్సరాలలో పిల్లల అభిజ్ఞాభివృద్ధి (కాగ్నిటీవ్ డెవలప్‌మెంట్) పై దృష్టి పెడుతుంది. పాలన్ 1000 తల్లిదండ్రులు, కుటుంబాలు ఇతర సంరక్షకులకు శిశువులు జన్మించిన మొదటి సంవత్సరాల శిక్షణను కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి రూపొందించిన సేవలను మిళితం చేస్తుంది. శిశువులు, పసిబిడ్డలు అనుభవపూర్వకంగా నేర్చుకుంటారు. ఆ అనుభవాలు వారి సంరక్షకులుచే రూపొందించబడ్డాయి. జీవితం ప్రథమ సంవత్సరాలలో బలమైన ప్రారంభానికి సంరక్షకులు కీలకం. ఈ కార్యక్రమం రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమ్ (ఖీఖాఐ) యొక్క మిషన్‌తో కలపబడింది. ఇది శిశువుల మొదటి వెయ్యి రోజుల్లో ప్రతిస్పందించే సంరక్షణను ప్రతిస్పందన తీరుపై కేంద్రీకరిస్తుంది.

పాలన్ 1000 పేరెంటింగ్ యాప్ సంరక్షకులకు వారి రోజువారీ దినచర్యలో వారు చేయగలిగే అంశాలపై ఆచరణాత్మక సలహాలను అందిస్తుంది. తల్లిదండ్రుల వివిధ సందేహాలను నివృత్తి చేస్తుంది. పిల్లల అభివృద్ధిలో ప్రయత్నాలను నిర్దేశిస్తుంది. రెండేళ్లలోపు పిల్లల అభిజ్ఞా వికాసం ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ పాలన్ 1000 ప్రేమను పెంచడం, మాట్లాడటం డ నిమగ్నమవ్వడం, ఉద్యమం ద్వారా అన్వేషణ, ఆటలు ఆడటం, కథలు చదవడం చర్చించడం, తల్లి పాలిచ్చే సమయంలో శిశువుతో అనుబంధం, ఒత్తిడి నిర్వహణ వంటి 6 సూత్రాలపై దృష్టి సారించింది.

డాక్టర్. వి అశోక్ బాబు, జాయింట్ సెక్రటరీ (ఆర్‌సిహెచ్), డాక్టర్ ప్రదీప్ వ్యాస్, మహారాష్ట్ర ప్రభుత్వం అదనపు ముఖ్య కార్యదర్శి (ఆరోగ్యం), డాక్టర్ సుమితా ఘోష్, అదనపు కమిషనర్ డ ఇంచార్జ్ (బాలల ఆరోగ్యం), కేంద్ర ఆరోగ్యశాఖ, శ్రీమతి రుష్దా మజీద్ (బివిఎల్ఎఫ్) , లుయిగీ డీఆక్వినో, యునిసెఫ్, డా.పుష్పా చౌదరి, డబ్యూహెచ్ఓ ఇండియా తదితరులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

కవులు, కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటోంది

మెదక్, ఆగష్టు 16: నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కవి సమ్మేళనం కవులను సన్మానించి, ప్రశంసాపత్రాలు అందచేసిన అదనపు కలెక్టర్ రమేష్ స్వతంత్ర భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన మెదక్ కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన కవి సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన కవి సమ్మేళనంలో జిల్లా నుంచి వచ్చిన కవులు తమ కవితలు, పాటలను వినిపించి అక్కడున్న అహుతులను అలరింపచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ... కవులు, కళాకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటోందన్నారు. కవులను ప్రోత్సహిస్తూ వారిని అన్ని రకాలుగా గౌరవిస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవులు, కళాకారులకు కొదవలేదని వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆయా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నందున కవులు, కళాకారులకు గౌరవమిస్తూ కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ రమేష్ వివరించారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, జడ్పీ ఈసీవో వెంకట శైలేష్, డీపీవో తరుణ్ కుమార్, డీఎస్‌వో శ్రీనివాస్, డీడబ్ల్యువో బ్రహ్మాజీ, ఇరిగేషన్ జిల్లా అధికారి శ్రీనివాస్‌రావు, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, డీఈవో రమేష్

కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెప్మా పీడీ ఇందిర, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో యువత విజయాలు సాధించాలి : మండలి చైర్మన్ గుత్తా

నల్లగొండ , ఆగష్టు 16: అమరుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న రంగాల్లో విజయాలను సాధించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా సందర్భంగా వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు.

గత ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.

కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఎస్పీ రెమా రాజేశ్వరి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ కమిషనర్ రమణ చారి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాం రెడ్డి పాల్గొన్నారు.

సామూహిక జాతీయ గీతాలాపన.

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): స్వతంత్ర భారతవజ్రోత్సవాలలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజపల్లి గ్రామంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి కౌన్సిలర్ జయ సలీమ్ , సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఏజీపీ గుడిసె సదానందం, కాంగ్రెస్ నాయకులు సంగ స్వామియాదవ్ పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో , విద్యార్థులు, గ్రామ ప్రజలు అధకసంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వతంత్రం లభించిందని, వారిని స్మరించుకుంటూ గీత జాతీయ గీతాలాపన నిర్వహించడం అభినందనీయమని అన్నారు .కౌన్సిలర్ జయ సలీం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన పోరాట యోధు ల్ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేములవాడ అర్బన్ మండలంలో ఘనంగా జాతీయ గీతాలాపన

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన పిలుపు మేరకు మంగళవారం రోజున ఉదయం 11:30 గంటల సమయంలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమమునకు వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర దేవస్థానం ముందు నుండి తిప్పపూర్ బస్ స్టాండ్ వరకు యువతీ, యువకులు, విద్యార్థులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, వ్యాపారస్తులు మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు దేశభక్తి భావంతో స్వతహాగా హాజరయి, పోలీసుల సూచన మేరకు క్రమ శిక్షణతోవ సామూహిక జాతీయ గీతాలాపన చేసినారు. ఇదేవిధంగా వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్ స్టాండ్, చెక్కపల్లి చౌక్ మరియు ఇతర కూడళ్లలో మరియు మండలంలోని అన్ని గ్రామాలలో కూడా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక గీతాలాపన లో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు, మరియు సహకరించిన వారందరికీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలస్,ఓ. వెంకటేష్ వేములవాడ టౌన్ పోలస్ లు కృతజ్ఞతలు తెలిపారు

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'

భారత స్వాతంత్ర్యోద్యమం దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన

(నిన్నటి సంచిక తరువాయి 4వ భాగం)

భారతదేశ స్వాతంత్ర్యోద్యమం గురించి ప్రస్థావన

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌కు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చిన పిలుపు మేరకు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే.... ఆజాదీ అంటే స్వేచ్ఛ.. అమృత్ అంటే అజరామరం. మహోత్సవ్ అంటే అతిపెద్ద సంరంభం.. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే అజరామరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సంరంభం అని అర్థం. రెండు వందల ఏళ్ల పాటు మన దేశాన్ని పాలించిన బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాగిన ఉద్యమమే జాతీయోద్యమం, స్వాతంత్ర్యోద్యమం. భారత జాతి, బ్రిటిష్ పాలకుల దాస్య శృంఖలాల నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు, తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన ఫలితమే 1947 ఆగష్టు 15 తేది నుండి దేశానికి స్వరాజ్యం సిద్ధించి, నేడు భారతదేశం అగ్రరాజ్యాల జాబితాలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళుతోంది. నాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితమే నేడు అనుభవిస్తున్న సేచ్ఛా స్వాతంత్ర్యాల ఫలం, ఆనాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధులను స్మరించి, ఘన నివాళులర్పిస్తూ, గత కాలపు చరిత్రలోకి వెళితే...

భారత్ కు గాంధీ ఆగమనం

మోహన్ దాస్ గాంధీ దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు. భారత దేశంలో నిరంకుశమైన రౌలట్ చట్టం, కూలీల పట్ల వివక్షనూ వ్యతిరేకిస్తూ తన గళాన్ని వినిపించాడు. ఈ ఆందోళనల సమయంలో గాంధీజీ సత్యాగ్రహం అనే ఉద్యమాన్ని తెరపైకి తీసుకుని వచ్చాడు. దీనికి స్ఫూర్తి పంజాబ్ ప్రాంతంలో 1872 లో బాబా రామ్ సింగ్ ప్రారంభించిన కూకా ఉద్యమం. ఈ ఉద్యమాలు ముగిసే సమయానికి దక్షిణాఫ్రికాలో జాన్ స్మట్స్ నాయకత్వంలోని ప్రభుత్వం నిరంకుశ చట్టాలను అధికారికంగా వెనక్కు తీసుకుంది. ఇరవై సంవత్సరాల తర్వాత భారతదేశానికి తిరిగివచ్చిన గాంధీకి ఇక్కడి పరిస్థితులు, రాజకీయాలు కొత్త. అప్పట్లో కాంగ్రెస్ కావాలని అడుగుతున్న ఉమ్మడి వ్యాపార సామ్రాజ్యాన్ని సమర్థించాడు. ఆంగ్లేయులు భారతదేశానికి తీసుకువచ్చిన పారిశ్రామిక అభివృద్ధి, విద్యాభివృద్ధి అప్పుడు దేశం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారంగా భావించాడు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతయైన గోపాలక్రిష్ణ గోఖలే గాంధీకి మార్గదర్శకుడిగా మారారు. గాంధీజీ ప్రతిపాదించిన అహింసా పూరిత సహాయ నిరాకరణ ఉద్యమం మొదట్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులకు రుచించలేదు. గాంధీ మాటల్లో చెప్పాలంటే సహాయ నిరాకరణ అంటే అధర్మపూరితమైన ప్రభుత్వ పరిపాలనను నిరసిస్తూ పౌరులు తమ వెల్లడించే అభిప్రాయం. దాన్ని అహింసాయుతంగా నిర్వహించాలి". అలా గాంధీ రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఎన్నో లక్షలమంది సామాన్య ప్రజల్లో స్ఫూర్తి రగిల్చగలిగాడు.

గాంధీజీ దూరదృష్టి ఎంతో మందిని జాతీయ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలోకి ఆకర్షించింది. ఈ ఉద్యమంలో భారతీయ వృత్తులు, పరిశ్రమలు వాటి మీద ఆధారపడి జీవితున్న ప్రజల పరిరక్షణ కూడా ఒక భాగం. ఉదాహరణకు బీహార్ లోని చంపారన్ లోవాణిజ్య పంటలను బలవంతంగా పండించమని పేదరైతులను బలవంతం చేస్తూ, వారి నుంచి అన్యాయంగా అధిక మొత్తంలో పన్నులు వసూలు చేస్తూ వారికి ఆహార ధాన్యాలు కూడా సరిగా అందుబాటు లో లేకుండా చేసే ప్రభుత్వ విధానాలపై పోరాడి విజయం సాధించారు.

రౌలట్ చట్టం దాని తదనంతర పరిణామాలు

1919 లో చేయబడిన రౌలట్ చట్టం సంస్కరణల సత్ఫలితాలను తీవ్రంగా తగ్గించి వేసింది. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా జరిగిన హిందూ-జర్మన్ కుట్ర, భారతదేశంలో మొదలయిన సాయుధ పోరాటాలలో జర్మన్ , బోల్షివిక్ ల పాత్ర ల పై విచారణచేయటానికి సామ్రాజ్య విధాన మండలి (ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్)చే నియమించ బడిన రౌలట్ అధికార సంఘం (రౌలట్ కమీషన్) సిఫార్సులకణుగుణంగా రౌలట్ పేరుపై ఈ చట్టం చేయబడినది. చీకటి చట్టంగా పరిగణింపబడిన రౌలట్ చట్టం వైస్రాయి ప్రభుత్వానికి కుట్రని విచ్ఛినం చేయటానికనే సాకుతో వార్తాపత్రికలపై ఆంక్షలువిధించటం, రాజకీయ కార్యకర్తలను విచారణ లేకుండానే బహిష్కరించటం, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా కుట్రకు పాల్పడుతునారనే అనుమానంపై ఏ వ్యక్తినైనా ధృవీకరించకనే నిర్బంధించటం లాంటి విశేష అధికారాలను దకలు పరిచింది. ఈ చట్టానికి నిరసనగా హర్తాళ్ కి పిలుపునివ్వటంతో దేశవ్యాప్తంగా కాక పోయినప్పటికీ విస్తృతంగా వ్యతిరేకత ప్రభలింది. 1919 ఏప్రిల్ 13న ఈ ఆందోళనలకు పరాకాష్ఠగా జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది, ఈ దురంతానికే అమృత్సర్ మారణకాండ అని కూడా పేరు. పంజాబ్ లోని అమృత్సర్ లో చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలపటానికి నాలుగు గోడల మధ్య జలియన్ వాలాభాగ్ లో సమావేశమైన 5000 మంది అమాయక నిరాయుధ ప్రజలపై రెజినాల్డ్ డైయ్యర్ అనే బ్రిటీష్ సైనికాధికారి ప్రధాన ద్వారాన్ని మూసివేసి విచక్షణా రహితంగా కాల్పులకు ఆదేశించాడు. మొత్తం 1,651 మార్లు చేసిన కాల్పులలో 379 మంది ప్రజలు మరణించారని 1,137 మంది గాయపడినారని బ్రిటీష్ వారి అధికారిక అంచనా. అయితే మొత్తం 1,499 మందిదాకా మరణించారని భారతీయుల అంచనా. ఈ దారుణ మారణకాండతో స్వపరిపాలనపై మొదటి ప్రపంచ యుద్ధసమయంలో భారతీయులలో చిగురించిన ఆశలు అడియాశలైనాయి.

సహాయ నిరాకరణోద్యమాలు

మొదటి ప్రపంచ యుద్ధసమయంలో జరిగిన మొదటి స్వాతంత్ర్యోద్యమము వ్యాపారాత్మక ప్రదేశాలకే పరిమితమై దేశ ఏకీకరణకు పిలుపునివ్వక సామాన్య ప్రజలకు దూరంగానే నిలిచిపోయిందని చెప్పవచ్చు. 1930వ దశకంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారత రాజకీయాలలోకి ప్రవేశించటంతో దేశ ఏకీకరణ ప్రారంభమైనది.

మెదటి సహాయ నిరాకరణోద్యమం

మెదటి సత్యాగ్రహ ఉద్యమము బ్రిటన్ నుండి దిగుమతి చేసుకునే మిల్లు వస్త్రాలకు మారుగా భారతదేశంలో తయారయిన ఖద్దర్ని ఉపయోగించాలని పిలుపునిచ్చింది, అదియే కాక బ్రిటిషు విద్యాసంస్థలను , న్యాయస్థానాలని బహిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగాలను విడనాడాలని, పన్ను చెల్లింపులు నిలిపివేయాలని, బ్రిటీష్ వారి సత్కారాలను, బిరుదులను తిరస్కరించాలని పిలుపునిచ్చింది. 1919 లో చేయబడిన నూతన భారత ప్రభుత్వ చట్టాన్ని ప్రభావితం చేయటంలో చాలా ఆలస్యంగా ప్రారంభమైన సత్యాగ్రహోద్యమము విఫలమైనప్పటికీ భారత దేశంలో విస్తృత ప్రజాదరణ పొందింది. తత్ఫలితంగా పెద్దయెత్తున పాలనను స్తంభింపజేసి విదేశీ పాలనకు తీవ్రమైన ఒడిదుడుకులను కలిగించింది. అయితే ప్రజాగ్రహానికి గురియై 21 మంది రక్షకబటులు మరణించిన చౌరి చౌరా సంఘటనతో గాంధీ మెదటి సత్యాగ్రహోద్యమాన్ని విరమించాడు. 1920 లో కాంగ్రెస్ ను పునర్వ్యవస్థీకరించి నూతన విధివిధానాలు రూపొందించారు. స్వరాజ్యం వీటి లక్ష్యం. కాంగ్రెస్ సభ్యత్వనమోదు సరళీకరింపబడి నామమాత్రపు రుసుము చెల్లించటానికి అంగీకరించిన వారందరికీ అందుబాటులోకి వచ్చింది. స్వేచ్ఛాయుత విధానాల స్థానే నిర్దిష్ట నియంత్రణ కలిగి క్రమశిక్షణను పెంపొదించేందుకు అనేక స్థాయిలలో సంఘాలను ఏర్పరిచారు. వీటన్నిటి ఫలితంగా శిష్టజన వర్గాలకే పరిమితమైన సంస్థ నుండి జనాధరణ, జన భాగస్వామ్యం గల రాజకీయ పక్షంగా కాంగ్రెస్ రూపాంతరం చెందింది. 1922 లో గాంధీకి ఆరు సంత్సరాల కారాగార శిక్ష విధించారు, కానీ రెండు సంవత్సరాల కారాగార వాసానంతరం విడిచి పెట్టారు. కారాగారవాసం తరువాత గాంధీ సబర్మతీ నదీ తీరంలో సబర్మతి ఆశ్రమాన్ని స్థాపించాడు. అచటినుండి యంగ్ ఇండియా అనే వార్తాపత్రికను నడపటంతో పాటు హిందూ సమాజంలో వెనకబడిన, దళిత, అస్పృశ్య, పేద ప్రజల కోసం అనేక సంఘ సంస్కరణలను ప్రారంభించారు.

ఈ కాలంలోనే కాంగ్రెస్ పార్టీలోకి క్రొత్త తరం ప్రవేశించింది. చక్రవర్తి రాజగోపాలాచారి, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వీరిలో కొందరు. తరువాతి కాలంలో వీరు గాంధేయవాద విలువలననుసరించినా వాటితో విభేదించినా (భారత జాతీయ సైన్యం) భారత స్వాతంత్ర్య వాణిని స్పష్టంగా వినిపించారు. భారత రాజకీయాలు స్వరాజ్య పార్టీ, హిందు మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంటి అనేక మితవాద, అతివాద సంస్థల ఆవిర్భావంతో విస్తృతమయ్యాయి. మద్రాసులో బ్రాహ్మణేతరుల, మహారాష్ట్రలో మాహరుల, పంజాబులో సిక్కుల ప్రయోజనాలకు ప్రాంతీయ రాజకీయ పక్షాలు ప్రాతినిధ్యం వహించాయి. మహాకవి సుబ్రహ్మణ్య భారతి, వన్నినాథన్, నీలకంద బ్రహ్మచారి వంటి బ్రాహ్మణ ప్రముఖులు కూడా తమిళనాడులో స్వాతంత్ర్య సాధనకు, అన్ని కులాల ప్రజల సమానత్వానికై పోరాడారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు సందర్భముగా యావత్ భారతావనికి శుభాకాంక్షలు! జై భారత్!

మరిన్ని వివరాలు 5వ భాగం రేపటి సంచికలో

-శారద శృంగేరి
9490 26 1119

తేల్చుకోవాలి

మన దేశం
స్వతంత్ర దేశమై
నిస్సంకోచంగా నిండాయి డెబ్బయిదేండ్లు
ముమ్మాటికి
యిది కాలప్రవాహమే.

ఈ ప్రవాహంలో
దేశం కొట్టుకుపోతుందా?
ఈదుతుందా?
తేల్చుకోవాలి
తేల్చుకోకుంటే....!
తెర్లయిపోతుంది దేశభవిత

రూపుమారిన రాజకీయంతో
రూపాంతరమైన ప్రజాస్వామ్యంతో
నడుస్తున్నది ఎన్నికలవ్యాపారం
అయినా .....!
మనది ప్రజాస్వామ్యదేశమా
తేల్చుకోవాలి

కొనుగోలుశక్తి పెంచలేక
మద్దతుధర మర్మంతో
కొల్లగొడుతున్న ధరలు
వ్యవసాయానికి సాయమేనా
తేల్చుకోవాలి

పట్టెడన్నం పెట్టని
పట్టాసదువుల్లో సారమెంతో
బతుకు భారమెంతో
తేల్చుకోవాలి.

కండ కలిగినోడికి
కండలు కరిగినోడికి
పుక్కిడికిపంచుడే పాలనా
తేల్చుకోవాలి

యిట్లా
ఎన్నో తేల్చుకోవాలి
మరెన్నో మార్చుకోవాలి
ఈ వజ్రోత్సవాల వేళ

-జినుకల వెంకటేష్
9652092120

విజయ పథం

నడవండి నడవండి
ఆత్మవిశ్వాసంతో నడవండి
చిన్న చిన్న విషయాలకు
జీవితాన్ని దుఃఖమయం చేసుకోకు
అంత్రతంత్రాలతో విజయం రాదు
రాత్రికి రాత్రే విజయం దరి చేరదు
క్రమశిక్షణతో ప్రయత్నంతోనే విజయఫలం.

నడవండి నడవండి
లక్ష్యసాధనకై నడవండి
భయం, బద్ధకం బద్ధశత్రువులు
ఆందోళన, అనుమానం అనర్థాలు
మనపై నమ్మకమే మహాద్భుతాల మందిరం
ఆత్మవిశ్వాసమే ఆశయానికి ఆయుధం
ఆత్మన్యూన్యతే అంధకార అగాధం.

అడుగెయ్యండి అడుగెయ్యండి
ఆశావహ ధృక్పథంతో అడుగెయ్యండి
అంకితభావంతో అడుగెయ్యండి

అభిలాషతో అడుగెయ్యండి
అచల ప్రణాళికతో అడుగెయ్యండి.

కదలండి కదలండి
కలల కృపాణాలతో కదలండి
కాలం కేతనానికి ఖరీదు కట్టలేం
కాలప్రవాహంలో ప్రతిక్షణాన్నిఒడిసిపట్టండి
అసూయ రోగాన్ని వదిలేయండి
అభినందన గంధాన్ని హత్తుకోండి
అత్యాశతో అధఃపాతాళాన్ని
ఆడంబరాలతో అవస్థలను ఆహ్వానించకు.

మనసులో సంతోషం
మోములో దరహాసం
మాటలో మృదుత్వం
మీమీద మీకున్న నమ్మకం
మహాద్భుతాలను సాధిస్తె

ఓటమి నుంచి నేర్వాల్సింది
నిరాశ కాదు పట్టుదల
విజయసాధకులే మనస్ఫూర్తి
వేలసార్లు విఫలమై
పట్టుబట్టి బల్పు వెల్గించిన ఎడిసన్
ఓర్పుతో ప్రయత్నించి, ప్రయత్నించి
స్వాతంత్ర్యం సాధించిన
మహాత్ముడు ఎందరెందరో మహనీయుల
స్ఫూర్తితో నడవండి
అపజయాన్ని ఆత్మవిశ్వాసంతో అధిగమించండి!!

-డి.కె.చదువులబాబు
9440703716

శ్వాస లోనే పోగులు లెక్కిస్తున్న నేతన్నలు..

రోడ్డు పొడుగునా పడుగు వేసి
ఊపిరితిత్తుల నిండా గాలిని ఊదుతూ
శ్వాసలోనే పోగులను లెక్క వేస్తూ
నేలనంత దారపు కండెగ చుట్టిన మొనగాడా..

ఆకాశపు వెన్నెలను జరీ అంచు చీరగా మలిచి
జీవితమంతా దారపు పోగుల మోతా మోస్తూ
కళా నైపుణ్యమంతా వస్త్రము పై ప్రదర్శించి
మగ్గపు గోతిలో మౌనంగా కూర్చున్నావా మౌనముని..

వస్త్ర కావ్యాన్ని నూలు దారాలతో రచించి
బతుకు నాడెలో కండలను కరిగించి
పాకను వస్త్రపు రంగులతో వైభవంగా నిర్మిస్తే
పట్నపు అద్దాలమేడలో నీ ప్రతిమ ఉరివేయబడ్డాది..

కంచి పట్టుకు పట్టుపురుగై జ్వలిస్తివి
నూలు వస్త్రానికి పత్తి పువ్వై వికసిస్తివి
అద్భుత కళాఖండాన్ని నేలపై ఆరబోస్తివి
చివరికి వంటి మీదికి జానెడు వస్త్రం మీకు కరువైంది..

నీవు నేసిన కళా కౌశలం నీకే కప్పేందుకు
సావుకారులందరూ బేర సారం చేసిరా
నూతన వస్త్రాన్ని తన్నుక పోయి ప్రదర్శించి
నీ పాత బాకీ కి కొత్త రుణం కల్పించి ఇచ్చినారా..

గుండె చప్పుడు మగ్గం చప్పుడు లో కలిసె
నూగు పోగులన్ని ఉరితాడై కంఠము బిగించే
ఆత్మహత్యా ఆలోచన నీకు కల్పించింది ఎవరు..??
జాతి గొప్పతనాన్ని గుర్తించని అభాగ్యులం మేమే క్షమించు..

-కొప్పుల ప్రసాద్
9885066235

స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశ చరిత్రలో ఓ అద్భుత ఘట్టం : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశ చరిత్రలో ఓ అద్భుత ఘట్టమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం వజ్రోత్సవాల నేపథ్యంలోజిల్లా వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సరిగ్గా ఉదయం 11:30 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా జనగణమణ గీతాన్ని ఆలపించారు. కొత్త చెరువు బండ్ పై మున్సిపల్, పోలీస్ శాఖ సహకారంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ రాహుల్ హెగ్డే , మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ వేడుకలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.

స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన పోరాటయోధుల్ని స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకే సీఎం శ్రీ కేసీఆర్ ఈ నెల 8 నుంచి 22 వరకు 15 రోజుల పాటు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబురాలకు రూపకల్పన చేశారన్నారు. వజ్రోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, వార్డులు, జంక్షన్ లు, అన్ని ఇన్స్టిట్యూషన్ లలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో అందరూ ఉత్సహంగా పాల్గొంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడంప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. జాతీయ గీతం, పతాకం సహా జాతీయ చిహ్నాలను గౌరవించుకుంటూ వజ్రోత్సవ వేళ భారత దేశాన్ని గొప్ప దేశంగా ముందుకూ తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని అన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
-జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి శ్రీనివాస్ రావు, ఏ ఓ బి గంగయ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా సందర్భంగా వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని ఆయన పేర్కొన్నారు.

వారిని స్మరించుకుంటూ మహనీయుల బాటలో పయనిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని కోరారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల'లో భాగంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం మార్మోగింది. కలెక్టరేట్ లో జాతీయ గీతాలాపన అనంతరం జాతీయ జెండాలను చేతబూని న ఉద్యోగులు దేశభక్తి పూరిత నినాదాలు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సామూహిక జాతీయ గీతాలాపన

-75వ స్వాతంత్ర వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలిపైన , ఎంపిపి బూర వజ్రమ్మ బాబు జడ్పీటీసీ మ్యాకల రవి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో సర్పంచ్ వెంకటరమణ రావు ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. గ్రామపురవీదుల గుండ జాతీయ జెండాలతో ర్యాలీ తీశారు. కార్యక్రమానికి ఎంపీపీ బూర వజ్రమ్మ,జడ్పీటీసీ మ్యాకల రవి,ముఖ్య అతిథులుగా హాజరై స్వాతంత్ర సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమం చేయడం చాలా అభినందదాయకమని అన్నారు. బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయులను గుర్తు చేసుకుంటూ ఈ జెండా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. వాడవాడలా జాతీయ జెండాను ఎగిరేసి వారి భక్తి భవాని చాటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,వార్డు సభ్యులు ,వివిధ పార్టీలకు చెందిన నాయకులు విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు

ఏషియన్ పెయింట్స్ మరో ఛాంపియన్ 'స్మార్ట్‌కేర్ హైడ్రోలాక్'ని ఆవిష్కరించడానికి ఇద్దరు ఛాంపియన్‌లను తీసుకువస్తుంది

హైదరాబాద్, ఆగష్టు 16: ఛాంపియన్‌లు పుట్టరు, వారు తయారు చేయబడతారు అలాగే భారతదేశంలోని అతిపెద్ద పెయింట్ మరియు డెకార్ కంపెనీ ఏషియన్ పెయింట్స్ ద్వారా కొత్త ఎఎఅ కోసం కలిసి వచ్చిన ముగ్గురు సూపర్‌స్టార్‌లు ఇది నిజమని నిరూపించారు. భారతదేశపు ప్రముఖ తారలు మరియు బ్రాండ్ అంబాసిడర్లు, రణబీర్ కపూర్ మరియు ఖఎ సింధు కలిసి ఏషియన్ పెయింట్స్ 'స్మార్ట్‌కేర్ హైడ్రోలాక్' సంస్థ యొక్క ఇంటీరియర్ వాటర్‌ప్రూఫింగ్ ఛాంపియన్‌ను ప్రారంభించేందుకు ఒక టీమ్ గా వచ్చారు. హైడ్రోలాక్ అనేది ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న ఇంటీరియర్ వాటర్‌ప్రూఫింగ్ సొల్యూషన్, ఇది ఇబ్బంది లేకుండా సులువుగా అప్లై చేయవచ్చు.

ఏషియన్ పెయింట్స్ నిరంతరం ఎఎఅ లను తీసుకువస్తుంది, అవి చాలా కాలం వినియోగదారుల మనస్సులలో నిలిచిపోతాయి. స్మార్ట్‌కేర్ కోసం ఒగిల్వీ ద్వారా రూపొందించబడిన కొత్త ఎఎఅలో సూపర్ స్టార్లు రణబీర్ కపూర్ మరియు సరికొత్త అంబాసిడర్ ఖఎ సింధు నటించారు, రణబీర్ తన తదుపరి చిత్రం కోసం పివి సింధుతో కలిసి బ్యాడ్మింటన్ శిక్షణా సెషన్‌లో పాల్గొంటాడు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL CHIEF JUDGE: AT: SECUNDERABAD
A.S. No. 9 of 2022

Between:
1.Sri.Sanjeeva,
S/o. Joseph,
aged about 75 years,
Occ : Retd.Service
2. Sri.Christopher,
S/o. Late Xavier,
aged about 43 years,
Occ : Private Service.
3. Smt.Nirmala,
W/o. Late George,
aged about 55 years,
Occ : Government Servant.
4. Smt.Rajini,
W/o.Late Xavier,
aged about 60 years,
Occ : Housewife.
All are R/o.H.No.3-12-254,
Vangapally Garde ns,
Trimulgherry, Secunderabad
....Appellants

AND

Smt.Vijayalaxmi
@ Bharathamma,
W/o. A.Komaraiah,
aged about 50 years,
Occ : Housewife,
R/o.H.No.3-5-3, Plot No.5,
Airlines Colony,Trimulgherry,
Secunderabad.
....Respondent

Please take Notice to all concerned that the above Appellants have filed a Appeal A.S.No. 9 of 2022 against the Judg ment and Decree in O.S. No. 405/2016 pending on the File of Hon'ble XII Additional Chief Judge Court, At: Secun derabad. Please take Notice further the above A.S. No. 9 of 2022. is posted on **18-8-2022** and Respondent is here by directed to appear before the Hon'ble XII Additional Chief Judge Court, At: Secundera bad, either in Person or throu gh advocate failing which the matter will be determined as per Law.

(BY ORDER OF THE COURT)
R.RAMA KRISHNA
ADVOCATE
Flat No.102, MRM Towers,
Tarnaka, Hyderabad